# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

సోమవారం 17, ఫిబ్రవరి 2025 — 16 పేజీలు


## బీడు భూములకు గోదావరి జలాలు అందించడమే లక్ష్యం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



2వ పేజీలో...

క్రిమినల్ కేసులకు సిఫార్సు...?

అవినీతి ఏజెంట్ల గుండెల్లో పరిగెడుతున్న రైళ్ళు

ఎల్ఐసీలో ఏ నోట విన్న వార్తా కథనాలపైనే చర్చ

వార్త వరుస కథనాలపై హర్షం వ్యక్తం చేస్తున్న పాలసీదారులు

రెండుగా చీలుతున్న ఏజెంట్ వ్యవస్థ

కోదాడ కేసు మాదిరి భద్రాచలం శాఖలో సైతం కేసు నమోదు కానుందా..?

యూనియన్‌లను అడ్డం పెట్టుకుని చక్రం తిప్పుతున్న పెద్ద మనుషులు ఎవరూ ..?

**భద్రాచలం, ప్రభాతవార్త :** లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ కార్పొరేషన్ శాఖ భద్రాచలం నందు జరిగిన అవినీతి స్కామ్‌పై పూర్తి ఆధారాలతో ప్రచురించిన వార్త కథనాలతో ఎల్ఐసీ ఉన్నతస్థాయి అధికారులు లోతుగా విచారణ చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఆదివారం వార్త పత్రికలో "ష్ ... గప్‌చుప్" అనే శీర్షికతో ప్రచురించబడిన కథనం ప్రకారం ఇటువంటి కేసులు ఒక భద్రాచలం బ్రాంచ్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక బ్రాంచ్‌ల్లో చోటుచేసుకుని ఉండవచ్చునని, సంస్థను మోసం చేసి నకిలీ ధృవీకరణ పత్రాలతో అప్పటికప్పుడు భీమా సౌకర్యం పొందిన ఘటనలు ఉండవచ్చు కానీ, పక్కా స్కెచ్‌తో ఏడు సంవత్సరాల ముందు నుంచే పాలసీలు నమోదు చేసి నామమాత్రపు ప్రీమియంలు పెట్టి భారీ మొత్తంలో భీమా పొందే పాలసీలను ఎంచుకుని ఆచరణలో పెట్టిన కథనంతో ఎల్ఐసీ యాజ మాన్యం సైతం విస్మయానికి గురైనట్లు సమా చారం. దీనితో ఇటువంటి కేసులు ఇంకా ఎక్కడెక్కడ జరిగాయి ...? భద్రాచలంలో ఎన్ని ఉండవచ్చు ...? ఈ విధమైన స్కామ్‌లకు తెర లేపుతున్న ఏజెంట్లు ఎవరు ..? అనే అనేక కోణాలలో విచారణ చేపట్టేందుకు విజిలెన్స్ ఇంక్వేరీని నియమి స్తున్నట్లు సమాచారం. ఆదివారం వార్త కథనాలను సామాజిక మాధ్యమాల్లో చూసి వందలాది మంది ఎల్ఐసీ డెవెలప్‌మెంట్ ఆఫీస ర్‌లు, క్లియ, ఏజెంట్లు, అధికారులు, సిబ్బంది దీనిపై స్పందిస్తూ చర్చకు తెర లేపారు.




16 లో..

# ఎల్ఐసీలో కదులుతున్న.. స్కాంల డొంక

### విజిలెన్స్ ఇంక్వేరీ దిశగా అడుగులు




# కవితమ్మా.. గిదేందమ్మా ?



### పార్టీ కోసం జైలుకెళ్లిన పెంట్యాల పుల్లయ్య కనిపించలేదా..?

విమర్శలకు తెర లేపిన కేసీఆర్ తనయ పర్యటన

ఖమ్మం జిల్లాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి పరామర్శ..

అన్నదాతలను మోసం చేసిన కేసులో నిందితులకు ఓదార్పా..?

బీఆర్ఎస్ సభలా మారిన బీసీ కుల సంఘాల సమావేశం..

సొంత పార్టీ నాయకులే విమర్శలు చేస్తున్న వైనం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ తనయ కవిత ఓదార్పులు... పరామర్శలు... బీసీ కుల సంఘాల సమావేశం సైతం సొంత పార్టీ నేతలు నుండే విమర్శలు వ్యక్తం అవుతున్నాయన్న చర్చ జరుగుతోంది. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను మోసం చేశారన్న అభియోగం తో ఆరోపణలు ఎదుర్కొని కేసులో

2వ పేజీలో...

# చాపకింద నీరులా.. మెడికల్ మాఫియా



**పాల్వంచ, ప్రభాతవార్త:**

"దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి... అనే సామెతను మన పూర్వీకులు ఊరకనే అనలేదు... అందులో ఎంతో అర్ధం దాగి ఉంది... దానిని ఇలా కూడా వాడుకోవచ్చు అని చేసి చూపిస్తున్నాడు ఓ ఆర్టీజన్ కార్మికుడు... తన క్యాడర్ తక్కువైనా కానీ అందరినీ శాసించే స్థాయికి ఎదిగాడు... మొత్తం తాళాలు అతని గుప్పిట్లోనే ఉన్నాయి... తాను ఎవరి పేరు చెప్తే వారికి ఖచ్చితంగా మెడికల్ అన్ఫిట్ చేయడం ఖాయం.. అంత పవర్ అతని చేతిలో ఉంది... సాధారణ కార్మికుడు అధికారులు, ఇటు కార్మికులు, సీనియర్లను కూడా ఎలా మేనేజ్ చేసుకుంటున్నాడో ఏమో తెలియదు కాదు... ఇప్పుడు టీజీ జెన్కోలో జరుగుతున్న మెడికల్ మాఫియాకు మాత్రం అన్ని తానై కర్త, క్రియగా మారుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. నేనే రాజు... నేనే మంత్రిగా

- టీజీ జెన్కోలో ఏకచత్రాధిపత్యం చేస్తున్న కార్మిక నేత
- నేనే రాజు... నేనే మంత్రి అనే విధంగా సదరు నాయకుడి ఆగడాలు
- మెడికల్ అన్ఫిట్‌కు రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు వసూలు
- విద్యుత్ సౌధాలో డైరెక్టర్ పేషీలో ఉన్న ఆర్టిజనే కర్త, క్రియ

2వ పేజీలో...

# కవితమ్మా.. గిదేందమ్మా..?

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్న ఓ వ్యక్తిని పరామర్శించడం పట్ల కాంగ్రెస్ తో పాటు సొంత పార్టీ బి.ఆర్ఎస్ నాయకులు సైతం విమర్శించడం సర్వత్ర చర్చనియాంశమైంది. ఖమ్మం జిల్లాలో కవిత పర్యటన ఒక దిశా, నిర్దేశం లేకుండా జరగడం పట్ల ప్రతిపక్ష నాయకులతోపాటు సొంత పార్టీ నాయకులు సైతం విమర్శిస్తున్నారు. కొత్తగూడెం జిల్లాకు చెందిన రాజకీయ నాయకుడు గతంలో వివిధ క్రిమినల్ కేసులలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని పరామర్శించేందుకు ఎమ్మెల్సీ కవిత ఆగమేఘాల మీద ఖమ్మం రావడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని రాజకీయ విమర్శకులు, పరిశీలకులకు సైతం అంత చిక్కడం లేదంటున్నారు. వాస్తవానికి రాజకీయాలలో తమ కార్యకర్తలు కానీ, పార్టీ కోసం త్యాగం చేసిన వారు, పార్టీ అభివృద్ధి కోసం తప్పుడు కేసుల పాలై ఇబ్బందుల్లో ఉన్న వారిని సాధారణంగా రాజకీయ నాయకులు పరామర్శించి వారి కుటుంబాలకు ఓదార్పు ఇవ్వడం కొంతవరకు సర్వసాధారణం. కానీ శనివారం ఎమ్మెల్సీ కవిత పర్యటన ఆద్యంతం విమర్శలకు తావిస్తోందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చర్చ జరుగుతోంది. ప్రధానంగా పరామర్శలు అన్నీ కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారివే కావడంతో విమర్శకులకు మరింతగా అవకాశం ఇచ్చినట్టు అయింది. అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్ద పెద్ద పదవులు వెలగబెట్టి పార్టీని అడ్డం పెట్టుకొని తమ ఇష్టం వచ్చినట్టు సొంత లాభం కోసం తమ తాపేదార్ల కమిషన్ల కోసం కక్కుర్తి పడి కెసిఆర్ ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసి ఆర్థిక, సామాజిక రాజకీయ రంగాలలో విమర్శలు ఎదుర్కొని బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడానికి అంతో ఇంతో పాత్ర వహించినారన్న ఆరోపణలు ఎదుర్కొన్న ఖమ్మం జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నేతలు సైతం కవిత పర్యటనలో మొహం చాటేయడం మరింతగా అనుమానాలకు తావిస్తోంది. అధికారం అడ్డం పెట్టుకొని ఇసుక, మట్టి, తదితర మాఫియాలను నిర్వహించి కోటాను కోట్లు సంపాదించి తీరా పార్టీ అధికారం లేని సందర్భంలో కవిత పర్యటిస్తున్నారు అన్న విషయం తెలిసి కూడా కనీసం అటువైపు తిరిగి చూడకపోవడం పట్ల ఆ నాయకులపై బిఆర్ఎస్ కార్యకర్తలు మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తులు, తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచిన వారు నాడు సీమాంధ్ర పాలకులతో కుమ్మక్కై తెలంగాణ జెండాను అవమానించిన గిరిజన ప్రాంతంలో ఉంటూ గిరిజన ప్రజల ను హీనంగా చూస్తూ ఏజెన్సీ చట్టాలను తమకు అనుకూలంగా మార్చుకుని గిరిజనేతరులుగా ఉంటూ తమ రాజకీయ దందాను కొనసాగిస్తున్న వ్యక్తులను ప్రత్యేకంగా వచ్చి పరామర్శించడం పట్ల ఆ పార్టీ నాయకులే లోలోన మదన పడుతున్నారు. ఈ విషయంలో కెసిఆర్ పుత్రిక కవితను ఓ మాజీ ఎమ్మెల్యే పక్కదారి పట్టించారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మోసం చేసిన కేసులో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తిని తమ పార్టీ నేతగా ప్రకటించడం ఏంటని కొత్తగూడెం జిల్లా కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఖమ్మంలో ఎందుకు హడావిడి పర్యటన... ఖమ్మంలో జరిగిన కవిత పరామర్శలు ప్రధానంగా భూ ఆక్రమణలు, ధరణి చట్టంలో ఉన్న లొసుగులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం, పేదల భూములను తప్పుడు పేర్లతో తప్పుడు సర్వే నెంబర్లతో కాజేశారు అన్న అభియోగంతో కేసులు ఎదుర్కొని బి అర్ఎస్ పార్టీకి తీరని నష్టం చేసిన వ్యక్తుల ఇండ్లకు వెళ్లి పరామర్శించడం పట్ల కూడా కవిత పర్యటనలో తప్పటడుగులుగా టిఆర్ఎస్ కార్యకర్తలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇదే నాయకులు కవిత ముందు తమ కార్యకర్తలను ఉంచి బల ప్రదర్శనకు దిగడం మరింత నవ్వుల పాలు అయ్యేలా చేసింది. అనంతరం బీసీ సంఘాల కు చెందిన వివిధ కులాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం కూడా కవిత పాల్గొని బీసీల ఐక్యత కోసం పనిచేస్తున్నానని చెప్పినా... అక్కడ జరిగిన తంతు చూసి బిఆర్ఎస్ కార్యకర్తలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. రాజకీయంగా, సామాజికంగా రిజర్వేషన్లు సాధించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసుకున్న బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సైతం పూర్తిగా బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలా మారిందని విమర్శలు వినిపించాయి. చివరిగా బిఆర్ఎస్ నాయకుని ఇంట కవిత కాస్తంత విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లిన సందర్భంలో మాత్రం కొందరు టిఆర్ఎస్ ముఖ్య నేతలుగా ఉన్నవారు ప్రత్యక్షమై కవితకు శాలువాలు కప్పి, మోమెంటులు ఇచ్చి, ఫోటోలు దిగడం మరో తరహా విమర్శలకు తావిచ్చింది. ఇలా ఒక ముఖ్యమైన నాయకురాలిగా ఉన్న కవిత పర్యటన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ కార్యకర్తల ఆలోచనల్లో కాక రేపిందన్న చర్చ జరుగుతోంది. పార్టీ కోసం జైలు కూడు తిన్న పుల్లయ్య గుర్తు రాలేదా..?కవిత పర్యటన ఒకవైపు విమర్శల పాలు కాగా, మరోవైపు కార్యకర్తల ఆగ్రహానికి సైతం గురైంది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధిర నియోజకవర్గం చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో 60 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెండ్యాల పుల్లయ్య ఇటీవల ఓ కేసులో జైలుకు వెళ్లాడు. అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య ను అయ్యప్ప మాల దీక్షలోనే పోలీసులు అరెస్టు చేసి నిర్బంధంగా జైలుకు తరలించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా పెను దుమారం చెలరేగింది. వృద్ధుడైన పుల్లయ్య అరెస్టుతో ఆయన సతీమణి గుండె జబ్బుతో బాధపడుతూ హాస్పటల్లో చేరింది. నిబద్ధత కలిగిన నాయకుడిగా పేరున్న పుల్లయ్య అరెస్టుతో ఆ కుటుంబం తీవ్రమైన మానసిక శోభను అనుభవించింది ఇటీవల ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. అలాంటి నాయకుని కుటుంబ సభ్యులను పరామర్శించాల్సి న కవిత అతని ఉసేత్తక పోవడం పట్ల కార్యకర్తలు మండిపడుతున్నారు.

# చాపకింద నీరులా మెడికల్ మాఫియా..

(మొదటి పేజీ తరువాయి..)

అన్నట్లుగా అతని చేతికి ఫైల్ వెళ్లి... అడిగినంత డబ్బులు ఇచ్చేస్తే చాలా అసలు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకపోయినా కానీ అన్ఫిట్ చేయించే తీరుతాడని పలువురు చెప్పుకుంటున్నారు. ఒక మెడికల్ అన్ఫిట్ కేసుకు దాదాపు రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ సౌధాలో డైరెక్టర్ హెచ్ఆర్ పేషీలో ఉన్న ఒక ఆర్టిజన్ ఈ మెడికల్ మాఫియాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కేవం ఆర్టిజన్ ఒక్కడి వల్ల ఇది సాధ్యం కాదు... ఇందులో పెద్దవాళ్ల సపోర్టు ఖచ్చితంగా ఉండే ఉంటుందని, ఒక ఆర్టీజన్ చేతిలోఇంత పవర్ ఎలా ఉంటుందని... పై స్థాయి అధికారులు ఈ ఆర్టిజన్ను అందరి ముందు చూపిస్తున్న వెనక నుంచి కార్యక్రమాలన్ని నడిపిస్తున్నారేమో అంటూ పలువురు కార్మికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**– చాపకింద నీరులా మెడికల్ మాఫియా...**

పాల్వంచ కేటీపీఎస్ కేంద్రంగా మెడికల్ మాఫీయా జోరుగా నడుస్తుందనడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. గతంలో విద్యుత్ సౌధాలోనే డైరెక్టర్ హెచ్ఆర్ పేసీలో సీఎల్గా పనిచేస్తున్న ప్రస్తుతం ఆర్టిజన్గా కొనసాగుతున్న వ్యక్తి ఇందుకు కర్త, క్రియ అంటూ పలువురు చెప్పుకుంటున్నారు. గతంలో 2010 అప్పులు జేపీఏ నోటిఫికేషన్ వచ్చినప్పుడు ఐటీఐ నకిలీ సర్టిఫికెట్ల విషయంలో సూత్రధారిగా ఉన్నాడని, అప్పటి సీఎండీ విజయ్నందు సదరు వ్యక్తిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయినా కూడా తన ప్రవర్తనలో మార్పు రాకుండా సీఎండీలు వస్తారు పోతారు... మనం లోకల్ అన్నట్లు ఉన్నతాధికారులను సైతం తన చెప్పుచేతల్లో పెట్టుకొని వారికి కూడా లంచాలు ఇచ్చుకొని ఈ తతంగం అంతా జరిపించుకుంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక కార్మిక సంఘం నాయకుడు, ఒక డైరెక్టర్ సూచన మేరకు కోర్టు డైరెక్షన్ తెచ్చుకున్నాడు. తిరిగి అదే పేషీలో పస్తుతం ఆర్టీజన్గా కొనసాగుతున్నాడు. ఇతని దందాలు అవినీతికి పాల్వంచకు చెందిన కార్మిక సంఘం నాయకుడు వెన్నుదన్నుగా నిలిచాడు. ఇతను కూడా పాల్వంచ వాసి.. ఇతను చేసే ప్రతీ దందా ప్రతీ ఒక్క అధికారికి తెలిసినా కూడా విద్యుత్ సౌధా నుంచి తొలగించకుండా ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్లో నకిలీ మెడికల్ సర్టిఫికెట్ల వైద్య అధికారులతో మాట్లాడి ఒక రేటుకు ఈయన సమకూరుస్తాడని కార్మికులు గుసగుసలాడుతున్నారు.

**– కార్మిక సంఘం ముసుగులో మాఫియాను కొనసాగిస్తున్న నాయకుడు**

ఒక కార్మిక సంఘం తన అవసరాల కోసం దళితులని ఇద్దరు ముగ్గురు నాయకులను తయారు చేసి అధికారులపై ప్రయోగిస్తూ దళిత అనే కార్డు ఉపయోగిస్తూ కార్మిక సంఘం నాయకుడు చేసే అవినీతిని బయటకు రాకుండా పనిచేస్తున్నారు. అదే సంఘంలోని కొంతమంది నాయకులపై తపనఉపడు ప్రచారం చేయిస్తూ వారిని అణగ తొక్కి తన కాళ్ల కింద ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని ఆ సంఘంలోని నాయకులే గుసగుసలాడుతున్నారు. మెడికల్ అన్ఫిట్ అనేది కుటుంబంలో ఎవరికీ ఉద్యోగం లేకపోతే అనారోగ్య కారణాల రీత్యా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగాలు ఇవ్వాలి.. కానీ అడ్డదారిలో ఉద్యోగాలు పొందుతున్నారు. ఒక ఇంట్లో ఒక ఉద్యోగం ఉంటే ఇంకొక ఉద్యోగం ఇవ్వకూడదనేది రూల్. ఆ రూల్ని తుంగలో తొక్కి సదరు కార్మిక సంఘం నాయకుడు ఉద్యోగాలు ఇప్పిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇతర కార్మిక సంఘం నాయకులు కూడా ఈ పైరవీలపై అనేకమార్లు ఫిర్యాదు చేశారని కొందరు తెలియజేశారు. ఆ కార్మిక సంఘం నాయకుడిపై సీబీఐ విచారణ జరిపించి నిజాలు బయట పెట్టాలని కార్మికులు గుసగుసలాడుతున్నారు.

**– అన్నీ తెలిసినా చర్యలు శూన్యం...**

టీజీ జెన్కోలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, మెడికల్ మాఫియా గురించి ఉన్నతాధికారులకు తెలియకుండా ఏదీ జరగదని పలువురు చర్చించుకుంటున్నారు., కేవలం ఒక ఆర్టీజన్ కింది స్థాయి నుంచి పైస్థాయి అధికారులను మేనేజ్ చేస్తున్నాడంటూ ఆలోచించాల్సి న విషయమే అని పలువురు చెప్పుకుంటున్నారు. అతని వెనుక ఒక మాఫియా నడుస్తోందని, ఉన్నతాధికారుల అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటం వల్లనే తాను చెప్పిన వారికి మెడికల్ అన్ఫిట్ అయి వారి వారసులకు ఉద్యోగాలు కూడా వస్తున్నాయని, అతను చెప్పినంత ఇచ్చుకోలేని వారికి మాత్రం అన్ని అర్హతలు ఉన్నా కానీ అన్ఫిట్ కావడం లేదంటూ వారు ఆవేదన చెందుతున్నారు. సదరు కార్మిక సంఘం నాయకుడిపై సీబీఐ విచారణ జరిపించి ఈ మాఫియా గుట్టురట్టు చేయాలని, ఇందులో అధికారులు ఏ స్థాయి వారు ఉన్నా కానీ వారిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులు, పలు కార్మిక సంఘాల నాయకులు కోరుకుంటున్నారు.

# బీడు భూములకు గోదావరి జలాలు అందించడమే లక్ష్యం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీడు భూములకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇర వెండి గ్రామం తాళ్లూరి పంచాక్షరయ్య కు ఏర్పాటుచేసిన నవ నవిత కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొనీ పంచాక్షరయ్య ఆశీస్సులు తీసుకొని ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రిగా మూడున్నర సంవత్సరాలు అవకాశం ఉన్నందున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మూడు హామీలు నెరవేర్చటానికి కృత నిశ్చయంతో పని చేస్తానన్నారు. మొదటిది గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీడు భూములకు అందించడం, రెండవది భద్రాద్రి సీతారాముడి చెంతకు రైలు మార్గాన్ని తీసుకురావడం, మూడవది భద్రాచలంలో విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసి విమానాన్ని దించటం వంటి వాటిపై కృషి చేస్తానన్నారు. భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆశీస్సులు స్వర్గీయ ఎన్టీఆర్ ఆశీస్సులు తనకి ఎప్పుడూ ఉంటాయని ఏ ఊరికి వెళ్ళినా ఎక్కడికి వెళ్లినా అభివృద్ధి పనులను చూసి ప్రజలు తుమ్మల నాగేశ్వరావు చేసినవని చెప్పుకునే అదృష్టం స్వర్గీయ ఎన్టీఆర్ కల్పించిన అవకాశం అని అన్నారు. ఆయా పార్టీల పిలుపుమేరకు అగ్ర నాయకుల పిలుపు, సూచించిన విధంగా పలు పార్టీలోకి వెళ్లాను తప్ప తాను ఎప్పుడు ఎన్టీఆర్ సూచించిన వ్యక్తిని అని అన్నారు. పదవులు ఉన్నప్పుడు చేసే పనులలో ప్రజలకు ఉపయోగపడే విధంగా సత్ఫలితాలు అందే విధంగా చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల అభివృద్ధి చెందాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, లక్ష్యాలతో తాను అడుగులు వేస్తున్నానన్నారు. ఆయన వెంట పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# శైలో బంకర్ సమస్య పరిష్కరిస్తాం...

## బాధితులకు హామీ ఇచ్చిన మంత్రి తుమ్మల....



సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమీపంలో సింగరేణిసంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన శైలో బంకర్ ప్రభావం మూలంగా ప్రతిరోజు రైలుకి బొగ్గు లోడింగ్ సమయంలో దుమ్ము దూళి వల్ల ఆరోగ్యాల దెబ్బతింటున్నాయని గత వారం రోజుల నుంచి రిలే నిరాహార దీక్షల చేస్తున్నఅంబేద్కర్ నగర్ కాలనీ,బీసీ కాలనీ వాసులకు రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖల మంత్రి తుమ్మ నాగేశ్వరరావు న్యాయం చేస్తామని బాధితులకుహామీ ఇచ్చారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆదివారం పై కాలనీలకు చెందిన బాధితులు ఆదివారం కలుసుకొని బొగ్గు లోడింగ్ సమయంలో పడుతున్న దుమ్ము ధూళి వల్ల జరుగుతున్న నష్టంతమ బాధలను మంత్రి తుమ్మలకు వివరించటం జరిగింది. బాధితుల ఇబ్బందులను సావధానంగా విన్న మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడు అమల్లో ఉన్న దృష్ట్యా, ఇది పూర్తి అవగానే మీ యొక్క సమస్యలను పరిష్కరించడానికి సింగరేణి సీఎండి బలరాం నాయక్ ను నేరుగా ఇక్కడకు తీసుకువచ్చి మీరు పడే బాధలను వారికి వివరిస్తే వారు మీకు ఏమి చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది అనేది ఒక స్పష్టత వస్తుందని మంత్రి తుమ్మల బాధితులకు చెప్పడం జరిగింది. వీరంతా శైలు బంకర్ ఇక్కడి నుంచి తీసేయాలని మంత్రికి వివరించటంతో, బంకర తీయటం అనేది జరగదు కాకపోతే ప్రత్యామ్నాయంగా మీకు ఏమి చేయాలనేది సింగరేణి సంస్థ, ప్రభుత్వం ఆలోచిస్తుందని ఈ ఎన్నికల కోడ్ అయిందాకా ఓపిక పట్టండని మంత్రి తుమ్మల పై కాలనీ వాసులకు చెప్పడం జరిగింది. ఈ శైలో బంకరు సమస్య విషయం గురించి మంత్రి తుమ్మలజోక్యం చేసుకోవడంతో దీని ద్వారా ఇబ్బందులు పడుతున్న బాధితులకు న్యాయం జరిగే రోజులుదగ్గర్లోనే ఉన్నాయని వేచి చూద్దాం.

# కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న కేంద్రం

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్

సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వలన దేశంలో కార్పొరేట్ శక్తులు బలపడుతున్నాయని సంఘటన సంకట రంగాలు బలహీన పడుతున్నాయని ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు ఆరోపించారు. సత్తుపల్లి నగరంలో ఏఐటీయూసీ నియోజకవర్గస్థాయి కార్మిక సంఘాల సమావేశం నియోజవర్గ నాయకులు రామారావు అధ్యక్ష తన ఆదివారం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక చట్టాల వలన కనీస ఉద్యోగ భద్రత సమ్మె చేసుకునే హక్కు 8 గంటల పని విధానానికి విఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు. ఇప్పుడు ఉన్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాల్సిందని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సైతం కార్మిక రంగానికి మొండిచేయ మిగిలింది అన్నారు. మార్చి ఒకటో తేదీన ఖమ్మం జరిగే బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి సి నాల్గవ జిల్లా మహాసభలను భవన కార్మికులు జయప్రదం చేయాలని సింగ్ కోరారు. సంక్షేమ బోర్డుని రాష్ట్ర ప్రభుత్వం మరింత పటిష్టం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు రావి శివరామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యోబు హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ సత్తార్ పూరేటి రవి శ్రీను పిల్లి భాస్కర్ మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ నాయకులు మహాదేవ లక్ష్మి కొంటా వెంకమ్మ భవన నిర్మాణ కార్మికులు కంచ శ్రీనివాస్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బొందల చిట్టిబాబు ప్రకాష్ సింగ్ గుమ్మస్తాల సంఘం నాయకులు పొదిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీటీఎఫ్ కృషి ఫలితంగానే 2008 డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత



కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

డీఎస్సీ 2008 అభ్యర్థులకు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన్నట్లు టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ ఈరు, బానోత్ రాములు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్, ఖమ్మం అధ్యక్షులు మంగ్య నాయక్, రాష్ట్ర నాయకులు లింగా నాయక్, శ్యామ్‌లాల్, సీతారామ్, రవి, బాబులాల్ పాల్గొన్నారు.

## కరాటేలో సత్తా చాటిన విద్యార్థినీలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు సత్తా చాటారు. అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్ కరాటే, కుంగ్ ఫూ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో బావుసాయిపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన" మధుబాబు "



సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాత వార్త

సత్తుపల్లి మండలం గంగారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, విశ్రాంతి ఉపాధ్యాయుడు, పి ఈ టి, రాచమల్ల కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సమాచారం తెలుసుకున్న వ్యాపారవేత్త కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. ఆయన కుటుంబీకులను పరామర్శించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల నాగేశ్వరావు ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహం వద్ద మధుబాబు నివాళులర్పించారు. గ్రామంలోని తూర్పు బజార్లో నాగం వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు, ప్రకాష్ నగర్ కాలనీలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు నడ్డి రాంబాబు మాతృమూర్తి పున్నమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని మధు బాబు పరామర్శించారు. అనంతరం గంగారం గట్టు బజార్లో వుకే సత్యనారాయణ నాగలక్ష్మి దంపతుల కుమార్తె లిల్లీ గ్రేసీ ఓణీల ఫంక్షన్ లో కార్యక్రమంలో మధువాహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..

### ఒకరి పరిస్థితి విషమం, మరొకరికి తీవ్ర గాయాలు

మధిర ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ఎదురుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో డివైడర్ను ఢీకొన్న సంఘటనలో ఒక యువకుడు మృతి చెందగా ఒకని పరిస్థితి విషమంగా ఉండగా. మరొకరు గాయాలపాలైన సంఘటన శనివారం రాత్రి పట్టణంలోని శాంతి థియేటర్ వద్ద జరిగింది. పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఈ ప్రమాదం బారిన పడినట్లు స్థానికులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే తీవ్ర గాయాలు పాలైన ముగ్గురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన నాగ సాయి (18) మృతి చెందగా, మరో యువకుడు గౌస్ పాషా(17) కోమాలోకి వెళ్లినట్లు తెలిసింది. మరో యువకుడు అశోక్(18) యువకుడికి కాలు చేయి విరిగిపోగా, ఖమ్మంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదం లో మృతి చెందిన గాయపడిన యువకుల కుటుంబాలు నిరుపేద కుటుంబాలు. తల్లిదండ్రులు కూలినాళ్ళు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అప్పటివరకు తమ ఎదుట తిరిగిన ముగ్గురు పిల్లలు ప్రమాద బారిన పడి ఒకరు మరణించి, మరొకరు మృత్యువుతో పోరాడుతుండడం, మరొకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుండడం తో ఆయా కుటుంబాల్లో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. పట్టణంలోని బంజారా కాలనీ, ముస్లిం కాలనీకి చెందిన ఈ ముగ్గురు ప్రాణ స్నేహితులు కావడం గమనార్హం. ప్రమాద సంఘటన జరిగిన తర్వాత కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలాన్ని చేరుకొని పంచనామ నిర్వహించి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పట్టణ ఎస్ఐ సంధ్య తెలిపారు. ఇదిలా ఉండగా మృతి చెందిన యువకుడు నాగ సాయి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. పెద్ద ఎత్తున యువకులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కన్నీటి వీడుకోలు పలికారు. ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంకు గురైన సంఘటన తో పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితుల లోపాన్ని వేలెత్తి చూపెట్టడం జరిగిందని, పోలీస్ శాఖ అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్ విషయంలో ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్న క్రమంలో కేవలం రోడ్డుపై ఆక్రమణలు నియంత్రణ లేని, వాహనాల చట్టంపై అవగాహన లేని నిబంధనలను పాటించని వారి తప్పిదం వల్ల ముగ్గురు యువకులు ప్రమాద బారిన పడ్డారని పెద్ద ఎత్తున ప్రజలు పోలీస్ శాఖ పై విమర్శలు చేయడం కనిపించింది.

## మహిళల ఫోటోలు మార్ఫింగ్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాత వార్త :

మహిళల ఫోటోలు మార్ఫింగ్ చేస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. గద్దె బోయిన హరీష్ గత కొంతకాలంగా ఫేస్ బుక్ లో మహిళల ఫోటోలు మార్ఫింగ్ చేసి కుటుంబ పరంగా ఇబ్బందులు ఉన్నాయని చెబుతూ తగిన సహాయం చేయాలని ఫేస్ బుక్ ఫేక్ ఎకౌంట్ ద్వారా మెసేజ్ లు పెడుతూ మోసం చేస్తున్నాడని అదే గ్రామానికి చెందిన వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో హరీష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.


### టెండర్ ప్రకటన

వైడిఓ కొత్తగూడెం ప్రాజెక్ట్ టెండర్ నం.. మై కొత్తగూడెం 1/2025-26, కొత్తగూడెం 16-02-2025 వైడిఓ ప్రాజెక్ట్ ప్రకటించిన టెండర్ కొత్తగూడెం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామల పరిధిలో మేము చేయుచున్న ఎస్ఎంసిపి ప్రోగ్రాం నందు గల ఎర్త్ వర్క్ (మట్టికట్టలు, చెరువు పూడిక తీతలు, ఫారం ఫాంట్స్, చెరువుల మరమ్మతులు కొత్తవి నిర్మాణం తదితర ) పనులు మీషనరితో మరియు స్టోన్ వర్క్ చేయటకు అనుభవం, మిషనరీ గల కాంట్రాక్టర్ల నుండి సిల్ట్ టెండర్ కోరడమైనది. ఇతర వివరములకు వైడిఓ కొత్తగూడెం ప్రాజెక్ట్ ఆఫీసు లక్ష్మీదేవిపల్లి నందు సంప్రదించగలరు. **సెల్ నం : 9515831984** టెండర్ ప్రారంభ తేది : 17-02-2025 టెండర్ ముగింపు తేది 21-02-2025 మం, 12 గం లకు సీల్డ్ టెండర్ తేరుచు తేదీ.. 24-02-2025 ఉ. 11:30 నిమిషాలకు గమనిక = షరుతులు వర్తిస్తాయి మరియు సీల్డ్ రిజిష్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే స్వీకరించబడుతాయి. వైడిఓ కొత్తగూడెం ప్రాజెక్ట్ లక్ష్మీదేవిపల్లి (గ్రా) (మం) నియర్ ఎంపీఓ ఆఫీస్, గవర్నమెంట్ హై స్కూల్ రోడ్ - పిన్ కోడ్.. 507101

## అష్టలక్ష్మి యాగం కరపత్రాలు ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పట్టణంలోని కూనవరం రోడ్డు పాతగుండాల జాతీయ రహదారి సమీపంలో 23వ శ్రీ అష్టలక్ష్మీ యాగం నిర్వహించారు. ఈ తరుణంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను భద్రాచలం పట్టణంలోని రాఘవ నిలయం (రెడ్డి సత్రం) నందు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పట్టణ ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాగం నిర్వహించేస్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేసే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, జంటలు, కుటుంబ సమేతంగా వచ్చి ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మహిళల కొరకు సుమంగళి యాగం, కుంకుమార్చన, విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం, వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతిరోజు కూడా యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని వితరణ కార్యక్రమం జరుగునని తెలిపారు. 12 రోజులు కూడా విశేషమైన యజ్ఞం జరుగుతుందని, తమ వంతుగా అక్కడికి విచ్చేసి విశేషమైన సేవలను కూడా అందించవచ్చునని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకాచార్యులు పీతాంబరం రఘునాథ చార్య స్వామి, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు, వెంకటరెడ్డి,వెంకటేశ్వర్లు, దార బాలాజీ, అష్ట లక్ష్మి వైభవ దీపిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేలో మున్నూరుకాపులకు అన్యాయం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో బీసీలలో అత్యధిక జనభా కలిగిన మున్నూరుకాపుల సంఖ్య బలాన్ని తగ్గించే విధంగా సర్వే జరిగిందని మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కుకోట సూరిబాబు ఆరోపించారు. మున్నూరుకాపు సంఘం మండల కమిటీ సమావేశం ఆదివారం దుమ్ముగూడెం గ్రామంలో గాంధీజీ విగ్రహం వద్ద రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహం వద్ద తొలుత మున్నూరుకాపు సంఘం కార్యకర్తలు నిరసన తెలిపి, గాంధీజీకి వినతిపత్రం అందించారు. దమషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల పైచిలుకు మున్నూరుకాపులు ఉన్నారని, కానీ ఈ ప్రభుత్వం సర్వే నిర్వహించి 14 లక్షలుగా ఉన్నట్లు తప్పుల తడక కులగణన సర్వేను నిర్వహించారని పూదోట సూరిబాబు ఈ సందర్భంగా ఆరోపించారు. కులగణన సర్వేను తిరిగి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పతివాడ జగదీష్ కుమార్, కొమ్ము బాలకృష్ణ, ఏసు రాజు, అల్లడి వెంకటేశ్వరావు, తెల్ల వేణుగోపాల్, శ్రీధర్, ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ భూపతిరాజు జానకిరామరాజుకు సిపిఎం ఘన నివాళి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల నాయకులు కామ్రేడ్ భూపతి రాజు జానకి రామరాజు కు సిపిఎం ఘన నివాళి అర్పించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్ , మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి , కే బ్రహ్మచారి, కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ,గద్దం స్వామి, ఎం .చంద్రయ్య లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ భూపతి రాజు పార్టీ పట్ల అచంచల విశ్వాసంతో పని చేశారని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో పార్టీ కార్యక్రమాల్లో భూపతి రాజు చురుకుగా పాల్గొనేవారని అన్నారు.ఆయన మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు

### -మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాకలోని రాజీవ్‌నగర్‌లో నిర్వహిస్తున్న సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ 2025 సూపర్ అండ్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... గ్రామీణ ప్రాంతాలలో యువకులు క్రీడల పట్ల మంచి ఆసక్తితో ఉన్నారని, వారిని ప్రోత్సహిస్తే రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయిలో రాణిస్తారని ఆయన అన్నారు. మొదటి ప్రైజ్‌ను బూర్గంపహాడ్ మణి లెవన్ టీపీడీ ట్రోఫీతో పాటు రూ.20,116ను కైవసం చేసుకోగా, రెండవ బహుమతిని టీజీఎం లెవెన్ తాళ్ళగొమ్మూరు వారు గెలుపొందగా వారికి ట్రోఫీతో పాటు రూ.12,016 బహుమతిగా అందించారు. మొదటి బహుమతి దాతగా ధరావత్ చందునాయక్, రెండవ బహుమతి దాతగా పాకాల దుర్గాప్రసాద్‌లు నిలిచారు. ట్రోఫీలను హరిచంద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహకులు గుగులోత్ రాంబాబు, సుణావత్ నరేష్, చంద్రశేఖర్, రంజిత్, ఏసు, రఘు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## చల్లగుళ్ళ కుమారుడిని ఆశీర్వదించిన మంత్రి తుమ్మల

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ రాష్ట్ర స్థాయి నాయకుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు కుమారుడు నితిన్‌సాయి వివాహ్ వేడుకను పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఆదివారం పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భద్రాద్రి జిల్లాలో విస్తృతంగా పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చల్లగుళ్ళ నాగేశ్వరరావు ఇంటికి చేరుకుని కుటుంబసభ్యులతో గడిపారు. ఈ సందర్భంగా నితిన్‌సాయి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఉండాలని, నూతన దంపతులు అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో కలకాలం కలిసి ఉండాలని దీవించారు. అదేవిధంగా భద్రాచలం పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులను ఆప్యాయంగా పలకరించారు. మంత్రి తుమ్మల వెంట టీఎన్‌టీయూసీ నాయకుడు పోటు రంగారావు, తదితరులు ఉన్నారు.



## బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకిన గుర్తు తెలియని వ్యక్తి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం గోదావరి వంతెన బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యాకు పాల్పడిన ఘటన ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ఓ క వ్యక్తి గోదావరిలో దూకేందుకు ప్రయత్నించగా బ్రిడ్జిపై ద్విచక్రవాహనంపై నుంచి వెళ్తున్న మరొక వ్యక్తి గమనించి కాపాడేందుకు ప్రయత్నించగా అంతలోనే గోదావరిలోకి దూకగా విషయాన్ని 100కు డయల్ చేసి వివరించాడు. దీంతో ఫైర్, పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగి మత్స్యకారుడు కనుకు ప్రసాద్ బోటు సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఎంత వెతికిన దూకిన వ్యక్తి ఆచూకీ లభ్యం కాలేదు.




## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం హైద్రాబాద్‌కు చెందిన శ్రీదత్‌రెడ్డి దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



## వైభవంగా మారిడమ్మ అమ్మవారి జాతర

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో మారిడమ్మ అమ్మవారి జాతర(పండుగ)ను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముత్యాలమ్మ అమ్మవారి గుడి నుండి సాయంత్రం మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, బాణాసంఛా, గిరిజన నృత్యాల నడుమ ఊరేగింపుగా ములకపాడు గ్రామం వద్దనున్న మారిడమ్మ అమ్మవారి చెట్టు వద్దకు వెళ్లారు. భారీ ప్రభలతో, అఖండ దీపంతో ఊరేగింపుగా ములకపాడులో ఉన్న మారిడమ్మ చెట్టు వద్దకు వెళ్లి పూజలను నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ముత్యాలమ్మ అమ్మవారి జాతర అనంతరం మారిడమ్మ అమ్మవారి జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో అనేక మంది భక్తులు మారిడమ్మ చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ అమ్మవారి జాతర చైర్మన్, మక్క గణేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చేయూత

### -ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా వంటసామాగ్రి, నగదు అందజేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని పెద్ద నల్లబెల్లి గ్రామంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు భద్రాచలం రెడ్‌క్రాస్ సొసయిటీ క్లబ్ సహకారంతో చేయూతను అందించారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు ఆదివారం వంటసామాగ్రి, కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్లం సీతమ్మ, లంక శ్రీనివాసరావు, మాట్ల శివాజీ, కుంజా శ్రీను, కోడి చంటి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశం..!

**- మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు జీరో..!!**

**- అప్పులకోసం రేవంత్‌రెడ్డి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు**

**- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు జీరో అని.. కేసీఆర్ పుణ్యమా అని పదిలక్షలకోట్లు అప్పుఅయ్యిందని, అలాగే రేవంత్‌రెడ్డి వచ్చాక అప్పులకోసం తెలంగాణ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారని.. రాష్ట్రంలో ఆర్థికసంక్షోభం వచ్చే అవకాశం ఉందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులోగల తులిప్ గార్డెన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి మంచి మనసు వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అన్నారు. బీజేపీ ఉపాధ్యాయుల సమస్యలు, వారి వెంట ఉంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డీఏ, సాలరీలు వెంటనే చెల్లిస్తున్నామని కానీ ఇప్పుడు తెలంగాణపరిస్థితి ఏమిటన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు జీరో.. కేసీఆర్ పుణ్యమా అని పదిలక్షల కోట్లు అప్పు అయ్యిందన్నారు. ఇక రేవంత్‌రెడ్డి వచ్చాక అప్పులకోసం తెలంగాణలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పాలసీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారం ముందే చెక్కులు ఇవ్వాలని మోడీ తెలిపారన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల అయినా కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారి ఉసురుపోసుకుంటున్నారన్నారు. ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్ల అన్నారు వాటి ఊసేలేదని, ఇక రాష్ట్రంలో ఆర్థికసంక్షోభం వచ్చే అవకాశం ఉందన్నారు. మనకు హైదరాబాద్ ఉంది కాబట్టి బతుకుతున్నామని, మోడీ వల్ల హైదరాబాద్‌లో అనేక కంపెనీలు వస్తున్నాయని, అదేవిధంగా అప్పులు పెరిగితే హైదరాబద్ వల్లకూడా మనకు ఆదాయం సరిపోదన్నారు. అమెరికాలో కూడా మేడిపండులా ఉంది కాబట్టి అక్కడ ట్రంప్‌ఈవిధంగా చేస్తున్నారన్నారు. నరేంద్రమోడీ పుణ్యమా పాకిస్తాన్‌ను భిక్షం ఎత్తుకునే పరిస్థితికి తీసుకవచ్చారన్నారు. దేశంలో కరోన, ఆర్థికసంక్షోభం వచ్చిన దేశంలో ఆర్థిక సంక్షోబం రాకుండా ముందుకు వెళ్లిందన్నారు. రాష్ట్రంలో 2వేల నాలుగువందల నుంచి రెండువేల ఏడువందల కిలోమీటర్ల జాతీయ రహదారిని మోడీ ఏర్పాటుచేశారన్నారు. వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కు, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రామగుండం ఫర్టిలైజర్ పరిశ్రమ నెలకొల్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గ్రామపంచాయతీకి కూడా గత పదేళ్లగా ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని మొత్తం మోడీ ఇచ్చారని తెలిపారు. దేశంలో అత్యధిక మద్యం అమ్మకాలు జరిగేది తెలంగాణలోనేనని.. ఇదేనా అభివృద్ధి అంటే అని ఎద్దేవా చేశారు. బీజేపీ పార్టీ టీచర్ల సమస్యలపై నిస్వార్థంగా పనిచేస్తుందని, ఉపాధ్యాయులకు గెలిచాక ఒక కార్యాచరణ ద్వారా మీకు అందుబాటులో ఉంటామన్నారు. దేశంలో కుంభమేళాకు ఇప్పటివరకు 65కోట్ల మంది ప్రతీ కుటుంబం నుంచి వెళ్లారని ఇది అద్భుతమైన సంప్రదాయం అన్నారు. నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయ్యారు కాబట్టే దేశంలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చారన్నారు. సర్వ ఉత్తమ ఉపాధ్యాయుడు సరోత్తంరెడ్డిని గెలిపించాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ గుండెబోయిన విజయ రామరాజు, ఎమ్మెల్సీ, జిల్లా ఇన్‌చార్జి రాజమౌళిగౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్‌గౌడ్, జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'వార్త' కథనానికి స్పందన..

**-ప్రకృతి వనం ధ్వంసంపై కేసు నమోదు..!**

**-వివరాలు వెల్లడించిన ఎస్ఐ మ్యాక అభినవ్**



*కాటారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగయ్యకుంటలో చేపట్టిన ప్రకృతి వనం కొంతమంది దుండగులు ధ్వంసం చేశారు. ఈమేరకు 'ప్రభాతవార్త' కబ్జా కోరల్లో పల్లె



ప్రకృతి వనం అనే కథనాన్ని ఆదివారం ప్రచురితం చేసింది. కాగా ఇది వరకే రేగులగూడెం పంచాయతీ కార్యదర్శి బండారి క్రిష్ణవేణి అధికారుల ఆదేశాల మేరకు ధ్వంసం జరిగినట్లు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో పోలీసులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి నలుగురిపై కేసు నమోదు చేసి వివరాలను వెల్లడించారు. కాటారం మడలం గంగారం ఎక్స్‌రోడ్డుకు చెందిన లింగాల ప్రవీణ్, బూడిదపల్లెకు చెందిన కోరళ్ల శంకర్, జక్కుల రాజయ్య, దోమ తిరుపతిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇట్టి విషయంలో సదరు నలుగురిలో దోమ తిరుపతి గంగారం మూల మలుపు వద్ద ఇంటి నిర్మాణం చేపడుతుండగా ప్రవీణ్, శంకర్, రాజయ్య అనే ముగ్గురు వ్యక్తులు ఇంటి నిర్మాణానికి సంబంధించిన కొయ్యలు అసవరం కాగా సమీపంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో పెరిగిన చెట్లను నరికి నిర్మాణం చేపడుతున్న దోమ తిరుపతి అనే వ్యక్తికి అప్పగించినట్లు తెలిపారు. దీంతో తిరుపతి నిర్మిస్తున్న ఇంటి వద్దకు చేరుకొని పల్లె ప్రకృతి వనంలో అక్రమంగా నరికిన సుమారు 80దుంగలను స్వాధీన పర్చుకొని రేగులగూడెం గ్రామ పంచాయతీలో భద్రపరిచినట్లు తెలిపారు. కాగా అక్రమంగా ప్రభుత్వ ప్రాపర్టీ అయినా పల్లె ప్రకృతి వనంలో పెరుగుతున్న చెట్లను అక్రమంగా నరికినందుకు గాను, అట్టి దుంగలను తిరుపతి అనే వ్యక్తికి అప్పగించినందుకు గాను నలుగురుపై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై అభిన వ్ మాట్లాడుతూ..ఎవరైనా సరే ప్రభుత్వ, ప్రజాధనాన్ని నిర్వీర్యం చేస్తే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై అభినవ్ తెలిపారు.




## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి*



నేటి సోమవారం జరుగనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, జిల్లా యంత్రాంగం ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం తాత్కాలిక రద్దును ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.

## టిపిసిసి ప్రెసిడెంట్‌ను కలసిన మాజీ మేయర్

**హన్మకొండ బ్యూరో, ( ప్రభాత వార్త)**



వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు ఆదివారం హైదరాబాద్ లో టీ పీ సి సి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కలిశారు. మేయర్ దంపతులు ఇద్దరూ అధ్యక్షున్ని కలవడం వెనుక ఆంతర్యం ఏమిటి అని నగరంలో చర్చ జరుగుతుంది.ఎర్రబెల్లి స్వర్ణ ప్రస్తుతం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.అక్కడే మంత్రి సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోగక వర్గం కావడం చర్చకు దారి తీసింది.మొదటి నుండి ఎర్రబెల్లి వర్సెస్ కొండా ల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్న విషయం అందరికి తెలిసిందే.పేరుకు పార్టీ ఒక్కటే అయినా ఇద్దరు కలిసి ఒక్క స్టేజ్ లో పాల్గొనడం తక్కువే.జిల్లాలో మంత్రి వల్ల తనకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని అధ్యక్షుల ముందు తన గోడును వెల బుచ్చు కున్నారా ,ఏమైనా నామినేట్ పదవుల విషయంలో కలిసారా అని చర్చ జరుగుతుంది. వారు కలిసిన సందర్భంగా వరద రాజేశ్వర్ రావును సంప్రదించగా జనరల్ విషయాలు మాట్లాడినట్లు చెప్పి విషయాన్ని కాంట్రవర్సీ చేయద్దు అన్నారు. ఏదీ ఏమైనా మాజీ మేయర్ దంపతులు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నీ పట్టుకొని ఉంది పదవిలో ఉన్న ,లేకున్నా కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు .రానున్న రోజుల్లో ఏమైనా జరగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

**వార్డెన్ నిర్లక్ష్యం అంటున్న బంధువుల ఆందోళన**

*వాజేడు ప్రభాత వార్త*



జ్వరంతో బాధపడుతూ ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు ఆశ్రమ పాఠశాలలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పేరూరు ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సోయం వినీత్ (14) అనే విద్యార్థికి మంగళవారం జ్వరం వచ్చింది. అక్కడి హెల్త్ వర్కర్ జ్వరం టాబ్లెట్ ఇవ్వడంతో ఆ పూటకు జ్వరం తగ్గింది. రెండు రోజులు సెలవు రావడంతో ఆ విద్యార్థి ని ఇంటికి పంపించారు.ఇంటికి పంపిన తర్వాత మరల జ్వరం రావడంతో తన మేనమామ శ్రీకాంత్ ధర్మవరం ఆర్.ఎం.పి వద్ద వైద్యం చేయించారు. అయినప్పటికీ తగ్గకపోగా కడుపులో నొప్పి రావడంతో ఏటూరు నాగారం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.మృతుడి తల్లి శైలజ హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తుంది. తండ్రి ఈ విద్యార్థి చిన్నతనంలోని కుటుంబాన్ని వదిలేశాడు. వార్డెన్ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లనే విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు.ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా వైద్యం ముందే అందించినట్లయితే విద్యార్థి చనిపోయేవాడు కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనతో పేరూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



<u>పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:</u>

ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బొల్లోరుగూడెం ప్రభుత్వ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. దివంగతులైన ఉపాధ్యాయులు బ్రహ్మచారి ,రాజుతెలుగు పండిట్ లు ఇందిరా సైన్స్ టీచర్ పి ఈ టీ మురళి గార్లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు ,నాగేశ్వరరావు, సుధాకర్, పద్మలత, జే. వి. ఆర్, శ్రీనివాస్, వి. టి ఆర్ ,కూర్మేశ్వర్ రావు, సీతారామలక్ష్మి, శారద, శ్రీనివాన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## అధికారులు సకాలంలో హాజరుకావాలి: కలెక్టర్

<u>*కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*</u>

ఫిబ్రవరి 17వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## సైక్లింగ్ పోటీలో సత్తా చాటిన సెయింట్ జోసెఫ్ విద్యార్థి



<u>*రుద్రంపూర్, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*</u>

భద్రాద్రి కొత్తగూడెం సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఇందులో రెండు కిలోమీటర్లు, 10 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో నిర్వహించిన సైక్లింగ్ పోటీలో రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న మంద భవిత్ మెడల్‌ను సాధించాడు. ఈ పోటీలను విద్యానగర్ కాలనీ నుండి బైపాస్ రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల దూరాన్ని నిర్దేశించారు, నిర్దేశించిన లక్ష్యాన్ని మంద భవిత్ సునాయాసనంగా చేరుకొని మొదటి బహుమతిని అందుకున్నాడు, విజేతకు ప్రశంస పత్రంతో పాటు మెడల్ను అందజేశారు.

# ఘనంగా జార్ఖండ్ కలెక్టర్ ఆంజనేయులు గృహా ప్రవేశం వేడుక

హాజరైన కవ్వంపల్లి, ప్రణవ్‌లు

<u>**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**</u>

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన దొడ్డె ఆంజనేయులు జార్ఖండ్ రాష్ట్రం డొంక జిల్లా కలెక్టర్‌గా ఆంజనేయులు విధులు నిర్వర్తిస్తున్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, జమ్మికుంట పట్టణంలో చదువుకుని, కష్టపడి, ఇంతింతై, వటుండితై అన్నట్లుగా ఐఎఎస్ సాధించిన ఆంజనేయులు ఉత్తర భారతంలో కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన పుట్టి పెరిగిన ఆబాది జమ్మికుంటలో పాత ఇళ్ల స్థానంలోనే నూతన గృహాన్ని నిర్మించుకున్నాడు. మాఘమాసం ఆదివారం పవిత్ర దినం కావడంతో నూతన గృహా ప్రవేశ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ క్షులు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారయణ, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల



ప్రణవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన దొడ్డె ఆంజనేయులు కలెక్టర్ హోదాలో ఉన్న పుట్టి పెరిగిన ఉన్న ఊరును కన్నతల్లిగా భావించి, గ్రామీణ ప్రాంతంలోనే ఇళ్ల నిర్మించుకోవడం అందరికి ఆదర్శనీయమని సత్యనారయణ, ప్రణవ్‌లు కొనియాడారు. తండ్రి దొడ్డె పోచయ్య మొమోరియల్ ట్రస్ట్ లోగోను సత్యనారయణ, ప్రణవ్‌లు ఆవిష్కరించారు. రానున్న కాలంలో



ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ ఆంజనేయులు ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, పుల్లూరి సదానందం, దొడ్డె సదానందంలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# 'మీడియా' ఘన విజయం...

**- పోలీస్ జట్టుపై విజయం సాధించిన మీడియా జట్టు**
**- తొలి బ్యాటింగ్ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**
**- హోరాహోరీగా క్రికెట్ టోర్నమెంట్**
**- పాల్గొన్న ఓఎస్డీ, భద్రాచలం ఏఎస్పీ, పోలీసు అధికారులు**

<u>*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*</u>

ఎప్పుడూ బిజీబీజీగా ఉండే రక్షక భటులు... వార్తల సేకరణలో నిమగ్నమయ్యే విలేఖరులు అందరూ ఆదివారం ఆటవిడుపుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్ జరిగింది. పోలీసు అధికారులు అందరూ బరిలోకి దిగి బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ చేస్తూ అందరినీ అబ్బురపర్చారు. ఈ పోటీలను



జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలి బ్యాటింగ్ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అందరినీ ఉర్రూతలూగించారు. అందరిలో నూతన ఉత్తేజాన్ని నింపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శరీర దారుఢ్యాన్ని ఇస్తాయని, గెలుపు ఓటములు సహజమని, అందరూ రెండింటిని





సమానంగా తీసుకుంటేనే క్రీడల్లో రాణిస్తామని చెప్పారు. అదే విధంగా ఓఎస్డీ పంకజ్ పరితోష్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్‌లు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. పోలీస్‌శాఖలో నిత్యం ఏదో ఒక కేసు విషయంలో బిజీగా ఉండే తామంతా ఇలా ఒకే వేదికగా కలుసుకొని ఆటల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జీవితంలో కూడా మంచి, చెడు, లాభనష్టాలు ఇలాఅన్నివస్తాయని, అన్నింటినీ సమానంగా తీసుకుంటూ ముందుకు సాగిపోవడమే జీవతమని అన్నారు. ఈ పోటీల్లో మీడియా జట్టు ఘన విజయం సాధించింది. పోలీసుల జట్టుపై గెలుపొందింది. రన్నరప్‌గా పోలీసు జట్టు నిలిచింది. విన్నర్, రన్నర్ జట్లకు ఓఎస్డీ, ఏఎస్పీలు కప్పులను అందించారు. మీడియా జట్టులో రాము 67 పరులు చేసి విజయాన్ని అందించాడు. బెస్ట్ బౌలర్‌గా ఎస్సై శ్రీకాంత్, మ్యాచ్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఎస్సై నరేష్‌లు నిలిచారు. సీఐలు, ఎస్సైలు సీనియర్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.







# మండలంలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి

. ప్రభాతవార్త ముదిగొండ ఫిబ్రవరి 16.

ముదిగొండ మండలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం రోజున పర్యటించారు. ముందుగా న్యూ లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసినటువంటి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం గంధసిరి గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా మాజీ ఎంపీపీ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మట్ట జనార్ధన్ రెడ్డి, రమాదేవి, దంపుతుల కుమారుడు గోపీనాథ్ రెడ్డి, చందన, వివాహ రిసెప్షన్ కార్యక్ర మా నికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దిం చారు. బాణాపురం గ్రామానికి చేరుకొని గ్రామ కాంగ్రెస్ నాయకులు వట్టికూటి వెంకటే శ్వర్లు ఇంటికి చేరుకొని ఆయనను పరామర్శిం చారు. గ్రామంలో అండర్ 17 క్రికెట్ క్రీడలకు



ఎంపికైన క్రీడాకారులు యర్ర రచిత, బెందు రేవతి లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందించారు. గ్రామస్తులు యొక్క వినతలను స్వీకరించారు. అనంతరం ఇటీవల మరణించి నటువంటి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరికంటి వెంకయ్య ఇంటికి చేరుకొని వెంకయ్య చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. .కార్యకడ్తిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరికంటి వెంకయ్య ఇంటి నుండి బయలుదేరుతుండగా ఒక కార్యకర్త భట్టి సారు



మేము కిరాయిలకి ఉంటున్నాము ప్రజా పాలన లో చదివినటువంటి పేర్లు చాలావరకు అనర్హులవి ఉన్నాయి. వాటిని గుర్తించి అర్హులకు ఇల్లులు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా భట్టి విక్రమార్క స్పందించి ప్రజాపాలనలో పేరు వచ్చిన వారికి ఇల్లు వచ్చినట్టు కాదు ఇందులో అర్హులు ఎంతమంది ఉన్నారనేది చూసి అధికారులు అర్హుల జాబితాను తయారు చేస్తారు. అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

మధిర ఫిబ్రవరి16 ప్రభాతవార్త

మిర్చి పంటను సాగు చేసే ఖమ్మం జిల్లాలో రైతన్నను ఆదుకునే దిశగా ఖమ్మం కేంద్రంగా మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కల్లాల్లోని మిర్చి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడిన రైతు సంఘం బృందం మాట్లాడుతూ, దళారుల బారిన పడి మిర్చి రైతులు మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖమ్మం జిల్లాలో పరిసర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు మండలాల్లో పెద్ద ఎత్తున మిర్చి పంటను సాగు చేయడం జరుగుతుందని ప్రతి ఏడాది రైతులు పండించిన పంటను అమ్ముకునే సమయంలో సరైన మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని, అలాగే మిర్చి పంటకు క్వింటాలకు 25000 మద్దతు ధరను నిర్ణయించి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మంద సైదులు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై మిర్చి రైతులతో ఖమ్మం మిర్చి మార్కెట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ప్రభుత్వాల కళ్ళు తెరిపించాలని. అప్పుల బాధలో ఉన్న రైతులకు ఆత్మహత్యలు శరణ్యం కాదని గిట్టుబాటు ధర రైతుల హక్కు అని పోరాడి సాధించాలని తెలంగాణ రైతు సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మందడుపు ఉపేంద్ర, నాయకులు కాలసాని కృష్ణ, షేక్ ఉద్దండు సాహెబ్, కొంగర రంగా, బట్ట సైదులు, సంపసాల గోపాలరావు లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## . కెవిఆర్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

మధిర ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మధిర పట్టణంలోని కెవిఆర్ జనరల్ హాస్పి టల్ లో నూతనంగా మంజూరైన రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఆయనకు ఆసుపత్రి అధినేత జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, డా. అరుణ కుమారి దంపతులు ఆస్పత్రి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, మధిర ప్రాంతంలో ప్రభుత్వం ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు వైద్య సేవలను ఉచితంగా అందించే ఆరోగ్యశ్రీ పథకం ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రాంత ప్రజలను కోరారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వివిధ రకాల సేవలు గురించి డాక్టర్ కోటా రాంబాబుని అడిగి తెలుసుకున్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో వైద్య సేవల కోసం వచ్చే ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ ఆదరా భిమానాలతో వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలని ఆయన ఆసుపత్రి యాజమాన్యం కు సూచించారు.

## జిల్లా స్థాయి టాలెంట్‌టెస్టులో ద్వితీయం స్థానం సాధించిన టీవీఎం విద్యార్థి



మధిరరూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

ఖమ్మంలోని సైన్స్ మ్యూజియంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి పరిశ సీతారత్నం టాలెంట్‌టెస్టులో మధిర టీవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన చింతోజు సాయిగౌతమ్ జిల్లాస్థాయిలో ద్వితీయస్థానం సాధించడమే కాకుండా రూ.ఆరువేల నగదు బహుమతిని పొందడం జరిగిందని పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా మధిర మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ సాయిగౌతమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం వివిధ సంస్థలు నిర్వహించిన టాలెంట్‌టెస్టుల్లో విజేతగా నిలిచిన గౌతమ్ పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో కూడా రాణించి 10జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. సాయి గౌతమ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం



ఎర్రుపాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ విమర్శించారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి పరిపాలన చేతకాక కేసీఆర్‌మీద అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. ఇప్పటివరకు ఒక్క హామీని కూడా సరిగా పూర్తిచేయలేదన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాన్ని ఎదుర్కోలేక కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సోమవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించి సేవా కార్యక్రమాలు చేయాలని నాయకులు, కారన్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం అయ్యవారిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కలసాని వెంకటనారాయణ సోదరుడి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యన్నం శ్రీనివాసరెడ్డి, శీలం కవిత, చిత్తారు నాగేశ్వరరావు, సేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సంక్రాంతి కృష్ణారావు, తిరుపతిరావు, నారాయణ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మిర్చి క్వింటాకు రూ.25వేల ధరతో ప్రభుత్వమే కొనుగోలు



మధిరరూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

గత రెండు సీజన్లలో మిర్చి సాగుచేసి కనీస ధర లభించక, వైరస్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని, రైతుల జీవితాలను వ్యాపారస్తుల లాభాల వేటకు వదిలేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని రైతుసంఘం జిల్లా నాయకుడు మందా సైదులు ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని రొంపిమళ్ల, ఆత్కూరు, దేశినేనిపాలెం, నిధానపురం గ్రామాల్లో కల్లాల్లో ఆరబోసిన మిర్చి పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళనతో ప్రభుత్వాల కళ్లు తెరిపించాలని, అప్పుల బాధలో ఉన్న రైతులకు ఆత్మహత్యలకు శరణ్యం కాదని గిట్టుబాటు ధర రైతుల హక్కు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మందడపు ఉపేంద్ర, కాలసాని కృష్ణ, షేక్.ఉద్దండుసాహెబ్, కొంగర రంగా, బట్టా సైదులు, సంపసాల గోపాలరావు, రైతులు పాల్గొన్నారు.

## ఇసుక కుప్పల సీజ్



మధిరరూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక కుప్పలను ఆదివారం తహసీల్దార్ రాంబాబు సీజ్ చేశారు. గ్రామసమీపంలోని ఏటి నుంచి ట్రక్కుల్లో తరలించి గ్రామంలోని ఓచోట ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచారని గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తహసీల్దార్ రాంబాబు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక చుట్టూ బౌండరీ గీయించి సీజ్ చేశారు. ఇసుకను అక్రమంగా తరలించి డంప్ చేస్తే అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన భట్టి

మధిర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా కుమార్తె సాత్వికస్వరాజ్ రంగ ల వివాహ వేడుకకు హాజరైన డిప్యూటీ సీఎం నవ దంపతులను ఆశీర్వదించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## జాతీయస్థాయి క్రీడల్లో జిల్లాకు పేరు తెచ్చిన మాలోతు సింధు



కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:

38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా కూనంనేని సాంబశివరావు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీస్తున్నటువంటి న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ వారిని, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్ మరియు తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె షబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, ఎస్.జి.ఎఫ్ సెక్రెటరీ వాసిరెడ్డి నరేష్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎండీ.బాబ్జి,భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్, రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ సెక్రటరీ నబి,హాకీ కోచ్ ఇమామ్, కోచ్ నాగరాజు, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## భూక్యా రాజేష్‌కు ప్రతిభా పురస్కారం



కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:

కొత్తగూడెం పట్టణానికి చెందిన కవి, చిత్రకారుడు భూక్యా రాజేష్ ను అనంతపురం సేవా ఫుడ్, సేవా లాల్ మహారాజ్ జయంతోత్సవాలలో "ప్రతిభా పురస్కారం"తో సన్మానించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ సేవాలాల్ ఆశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు కె. జగన్నాథరావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్లాల్ చేతుల మీదుగా రాజేష్ కు ఈ పురస్కారాన్ని అందజేశారు. గేయ రచన, గజల్ రచన, చిత్రలేఖనం, భాష, సంస్కృతి సాహిత్య రంగాలలో రాజేష్ చేస్తున్న కృషికి గాను ఈ పురస్కారం అందజేశారు. రాజేష్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కవులు, కళాకారులు, పుర: ప్రముఖులు అభినందించారు.

## కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు కలెక్టర్‌కు ఆహ్వానం

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:



ఈనెల 23 వ తేదీ ఆదివారం కొత్తగూడెంలో జరగబోయే కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా యువజ.న మరియు క్రీడా అధికారి పరంధామయ్య రెడ్డి, వివిధ క్రీడల ప్రెసిడెంట్లు సెక్రటరీలు పాల్గొనడం జరిగినది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల కరాటే పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ టోర్నమెంట్లో అందరూ పాల్గొనవలసిందిగా కోరడం జరిగింది. ముఖ్యంగా వివిధ కేటగిరిలో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. కట , కుమితి విభాగాల్లో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనపరుచుకోవాల్సిందిగా టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇంద్రాల శ్రీధర్ తెలియపరిచినారు

## రెక్కల రామక్క జాతరను ప్రభుత్వమే నిర్వహించాలి

### కొమరం వంశీకులు



అల్లపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కొమరం వారి విలవెల్పు అయిన శ్రీ రెక్కలరామక్క జాతర ఆనాటి పురాతన కాలం నుండి వంశీకులు సంవత్సరాల తరబడి ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి వచ్చే కొమరం వారి రెక్కల రామక్క జాతర జరుపుకుంటూ వస్తున్నామని మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు సత్యనారాయణ వెంకన్న అన్నారు. ఆలయ ప్రాంగణంలో కొమరం వారి వంశీకులతో వాదు మాట్లాడుతూ కొమరం వారి విలువెల్పు ఆనాటి నుంచి మన పూర్వీకులు చేసుకుంటూ వచ్చారు ఈతరం వరకు కూడ ప్రభుత్వాలు పాలకులు ఈ రెక్కల రామక్క జాతరను పట్టించుకోలేదని ఈ జాతరకు సతీష్ గడ్. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో ఉన్నటువంటి కొమరం వాళ్ల వంశీకులే కాకుండా రెక్కల రమక్క దేవుని దర్శించుకోవడానికి కోరిన మొక్కులు చెల్లించుకోవడానికి లక్షలలో ప్రజలు భక్తులు పాల్గొంటారని ఈనెల 18 నుండి మొదలయ్యే ఈ జాతర కు ఇల్లందు శాసనసభ్యులు కొమరం కనకయ్య పినపాక శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఐటీడీఏ పిఓ రాహుల్ ఈ జాతరకు ఆహ్వానితులుగా చేయడంతో ముందస్తుగా ఆలయ ప్రాంగంం లోఎటువంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా ఆలయ టీం ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికైనా ఇంత భారీ ఎత్తున జరిగే కొమరం వారి విలవేల్పు అయినా రెక్కల రామక్క జాతరను ప్రభుత్వ లాంఛనాలతో ప్రతి రెండు సంవత్సరాలకు జాతరను మహాద్భుతంగా జరిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చినకొమరం వారి వంశీకులు పాల్గొన్నారు

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ మండలాల్లో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆశీర్వదించారు నవభారత్ లోని కాంట్రాక్టర్ చెరుకూరి శేఖర్ బాబు కుమారుని వివాహ రిసెప్షన్‌లో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. గొల్లగూడెం (కొమ్ముగూడెం) లో కాపా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనివాస్ డెవలపర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. పాత పాల్వంచ అక్కల రాంబాబు మనుమడి పుట్టినరోజు ఫంక్షన్ లో పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. నవభారత్ నివాసి దోర్నాల వెంకటేశ్వరరావు మనుమడు, మనుమరాలుల ఫంక్షన్‌లో పాల్గొని, చిరంజీవులను ఆశీర్వదించారు.

పాత పాల్వంచలో మొగిలిశెట్టి రామకృష్ణ స్వగృహంలో ఉప్పలమ్మ పూజల్లో కొత్వాల పాల్గొని, పూజలు చేశారు. పాండురంగాపురంలోని స్వరాజ్య లక్ష్మీ గృహంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. పాల్వంచలోని ప్రముఖ న్యాయవాది అనుబ్రోలు రాంప్రసాద్ కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచలోని జంపాల వెంకటనర్సయ్య (బాబు) దశదిన కర్మల్లో పాల్గొని కొత్వాల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పాల్గొన్నారు.

## సైక్లింగ్‌ను ప్రారంభించిన కలెక్టర్

కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:

ఆదివారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రామవరం బస్ బైపాస్ రోడ్డు వద్ద నుండి ప్రారంభమైన జిల్లాస్థాయి సైక్లింగ్ కాంపిటీషన్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారె ఆదేశాలతో భోజనాల ఏర్పాటు



ములకలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ సుబ్బనపల్లికి చెందిన బండి వెంకటమ్మ ఇటీవల కరెంట్ షాప్‌తో మరణించడం జరిగింది. అయితే అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు ఆదివారం జరిగిన దశదిన కార్యక్రమానికి మాజీ సర్పంచ్‌లు కారం సుధీర్ కుమార్, భూక్యా పత్తిలాల్, కుంజ రవిల ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఇందుకు గాను కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్పీటీసి బత్తుల అంజి, నాగళ్ళ వెంకటేశ్వర్లు, అనుమోలు సత్యనారాయణ, ఎండి అంజుం, గుర్రం కృష్ణమూర్తి, దుబ్బ వసంతరావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహాయ సహకారాలు అందించారు.

## గ్రామాల్లో ఛలో హైదరాబాద్ పోస్టర్‌లు ఆవిష్కరణ



ములకలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

ఆరు గ్యారెంటీల అమలుకోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గట్టుగూడెం, రాచన్నగూడెం గ్రామాల్లో కార్యక్రమ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు అవుతున్నా ఇప్పటివరకూ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, హామీల అమలు కోసం ప్రయత్నాలు కూడా చేయడం లేదని ఆరోపించారు. గత పదేళ్ళు బిఆర్ఎస్ ప్రభుత్వంతో విసిగిపోయిన జనం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తారని ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని ఆ విషయాన్ని మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుకు పూనుకోవడం లేదని అన్నారు. విద్యార్థులు ఫీజురీఎంబర్స్ మెంట్, పోడు భూముల పట్టాలు, సీతారామ ప్రాజెక్టు నీళ్ళు, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు ఆచరణలో కూడా లేవని అన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న పోడుభూములను సాగుదారులకు ఇవ్వాలని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుకై ప్రజలంతా అధిక సంఖ్యలో ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాన్ని హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఆ కార్యక్రమంలో నాయకులు వంక సురేష్, దుబ్బ వెంకటేష్, మడివి చంద్రం, భాస్కర్, లక్ష్మి, సరోజ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల రూ.6వేల పింఛన్ వెంటనే అమలు చేయాలి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలో ఒకటైన వృద్ధులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం దాటినా కూడా వీటిపై స్పందించకపోవడం దారుణమని భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నం సత్తిబాబు పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కొత్త పింఛన్లు, రాక పాత పింఛన్లతోనే దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవి, గీత కార్మికులు అనేకమంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్త పింఛన్లు ఎప్పుడు పెంచుతారా అని ఎదురుచూస్తున్నారని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్ల కోసం సైట్ ఓపెన్ చేసి కొత్తవారికి పాత లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు పెంచే విధంగా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రమేష్, మదెల లక్ష్మయ్య, బద్దా శీను, కృష్ణ చైతన్య, ఆనంద్, దుర్గాప్రసాద్, కృష్ణకుమారి,రాజేష్, పాల్గొన్నారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

### -ఐటిడిఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



తేదీ 17 ఫిబ్రవరి 25 సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## సిఓఈ సెట్ విజయవంతం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఆదివారం నిర్వహించిన గిరిజన గురుకులాల సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఉభయ ఖమ్మం జిల్లా పరిధిలోని విద్యార్థిని,విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 395 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 375 మంది పరీక్షలు రాశారని, 20 మంది గైర్హాజరయ్యారని సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష చీఫ్ సూపరిటెండెంట్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. పుణ్యవతి తెలిపారు. మొత్తం 14 మంది పరీక్షల ఇన్విజిలేటర్లు తమ విధులు నిర్వహించారు. గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి, రీజనల్ అబ్జర్వర్ కే.నాగార్జున రావు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి వివరాల అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సెంటర్ అబ్జర్వర్ గా బి. కృష్ణ వ్యవహరించారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.



# పేద ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే

### -మా నేతాజీ హాస్పిటల్ లక్ష్యం..
### డాక్టర్ హేమంత్ కాకర్ల
### -విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం




బూర్గంపహాడ్, ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త):

భద్రాచలం నేతాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మొరంపల్లి బంజర గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ సుజాత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కాకర్ల మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం ప్రజలకోసం కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆర్థోపెడిక్ లాప్రోస్కోపిక్ సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. తమ వైద్యశాల నందు లాప్రోస్కోపీ వైద్య సేవలు తక్కువ కోత , తక్కువ ఖర్చు , త్వరగా కోలుకునే లాగా అత్యాధునిక వైద్య చికిత్సలతో పాటు ఆర్థోపెడిక్ వైద్య సేవలు ఎముకలు విరిగిన వారికి ఆపరేషన్లు, అలాగే మోకాళ్ళ కీళ్ల మార్పిడి ఆపరేషన్లు , కీళ్లవాతానికి సంబంధించిన సమస్యలకు, యాక్సిడెంట్ కేసులకు, అన్ని ఎమర్జెన్సీ కేసులకు 24 గంటలు వైద్యం అందిస్తామని తెలిపారు. తాము అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు లీలీ ఆర్థో డాక్టర్ హేమంత్. కాకర్ల, శిబిరానికి వచ్చిన 200 మంది ప్రజలకు అవసరమైన వారికి గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్ష, షుగర్ పరీక్ష ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. తాము ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి, విజయవంతం చేసినందుకు ప్రజలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు జక్కిరెడ్డి. శ్రీనివాస రెడ్డిడాక్టర్ నరసింహారెడ్డి బంజర ప్రముఖులు సారెడ్డి దామోదర్ రెడ్డి, బీజ్జం వెంకటరామిరెడ్డి, సోము ఆదిరెడ్డి, చేతుల పెద్ద రత్నం, అలవాల సీతారామరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, మూల లక్ష్మిరెడ్డి, చేయూత ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 168వ వారంకు చేరిన మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :



మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదాన కార్యక్రమం 168వ వారంకు చేరుకుంది. కాగా ఈ ఆదివారం బొజ్జ సీతమ్మ, మీసాల నూకాలమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్/ తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 250 మందికి అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి ఉచిత అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదలకు ఈ విధంగా సేవలందించడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమతమ శుభకార్యాలను, జ్ఞాపకార్థ కార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకోవాలని కోరారు. అన్నదాతలు శేశెట్టి సాంబ శివరావు, శేశెట్టి రవితేజ, రౌతు నర్సింహారావు, బూహ్యావరపు ప్రతాప్. కొంగూరు నర్సింహారావు, దొడ్డ ప్రభుదాస్, ఉమ్మలేటి మల్లికార్జునరావు, సొల్లంగి నాగేశ్వరరావు, ముమ్మనేని అరవింద్, బంటు నర్సింహారావు, చింతల రాము పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలకు ఎమ్మెల్యే పాయం హాజరు

బూర్గంపహాడ్ ,ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త):



మండల వ్యాప్తంగా ఆదివారం జరుగుతున్న వివాహ, పలు శుభ కార్యక్రమాలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా బంజరు గ్రామం ఫంక్షన్ హాల్ లో మూల చిన్న ఆది రెడ్డి చిన్న కుమారుడు కృష్ణ కాంత్ రెడ్డి వివాహానికి హాజరై ఆశీర్వదించారు, అనంతరం గౌతాపురం మరో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఇర వెండి గ్రామంలో తాళ్లూరి పంచాక్షరి అయ్యా నవ నవత అనే కార్యక్రమానికి హాజరయ్యారు. మరికొన్ని శుభకార్యాలకు హాజరయ్యారు. అయిన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చారణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కులగణన చెయ్యాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**



రాహుల్ గాంధీ కులం ఏమిటి అని అడుగుతున్న బిజెపి పార్టీ వారు ముందు దేశంలో కులగణన చేపట్టి రాహుల్ గాంధీ ఇంటికి వెళ్లివారి కులం అడగాలని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ నానమ్మ, తండ్రి దేశం కోసం కోసం ప్రాణాలు అర్పించిన మహా నేతల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన కులం ఏమిటి అని మీకు తెలవదు అనుకుంటే ముందుగా మీ నాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీనీ అడగండి అని తెలిపారు. రాహుల్ గాంధీ కుటుంబం పై బిజెపి నాయకులు విషం చిమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనై బిజెపి నాయకులు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**

అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో మార్చి 9వ తారీఖున ప్రతిష్ఠించుకోబోతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణమునకు మొండికుంట గ్రామ పెద్దలు, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, సుగుణ దంపతులు ఆలయ నిర్మాణానికి రూ.1,51,116 తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**-మరొకరికి తీవ్ర గాయాలు**

**పినపాక ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**



మండల పరిధిలోని చెగారసలా దుగినేపల్లి ప్రధాన రహదారిపై ఆదివారం లారీ బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్సై రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు వ్యక్తులు మల్లూరు నుండి మణుగూరు వైపు వస్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు మాటూరి హనుమంతరావు కొత్త మల్లూరు గ్రామంకు చెందినవాడిగా గుర్తించారు. గాయపడిన మరో వ్యక్తి చర్ల మండలం గీసరెల్లి గ్రామానికి చెందిన మునిగేలా నాగేశ్వరరావుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు. గాయపడిన వ్యక్తిని మణుగూరు హాస్పిటల్‌కి తరలించగా మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## దళితులపై దాడి చేస్తే కఠినంగా శిక్షించాలి

**-ఎమ్ఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**

దళితులపై దాడి చేస్తే కఠినంగా శిక్షించే చట్టాలు ఉన్న ఇప్పటి సమాజంలో ఇంకా దళితులపై దాడులు ఆగటం లేదని,దాడులు చేసిన వారికి ఏ ప్రభుత్వమైన మరణ శిక్ష విధించాలని భద్రాద్రి జిల్లా ఎమ్ఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ముఖంగా తెలియజేస్తూ తమిళనాడులో బుల్లెట్ బండి నడుపుతున్నందుకు దళిత విద్యార్థిని చేతుల నరికిన ఘటన చోటుచేసుకుందని నిజంగా తన బండిని తనే నడుపుతూ ఉన్నాకూడా అక్కడ ఉంటున్న ముగ్గురు యువకులు ఆ సంఘటనను చూసి ఓర్వలేక వారు ముగ్గురు కలిసి దళిత కులంలో పుట్టిన నువ్వు బుల్లెట్ బండి నడపడం ఏమిటి అని చేతులు నరికారు అంటే ఈ సమాజం ఇప్పుడు ఉన్న చట్టాలు ఎవరికి వత్తాసుగా ఏమి చెబుతున్నాయో తెలుసుకోవాలని దేశం లో మరొకమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శిక్షలు కఠినంగా పడేలా ప్రభుత్వాలు వ్యవహరించాలని ఆయన అన్నారు.



## ఆదివాసి సంక్షేమ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

**పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 16:**



ఆదివాసి సంక్షేమ పరిషత్ నూతన మండల కమిటీ ఎన్నిక మండల కేంద్రంలో పినపాకలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70, యల్ టి ఆర్ చట్టాలను ప్రభుత్వ అధికారులు పటిష్టంగా అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 ని ప్రత్యేక చట్టం చేయాలని,ఏజెన్సీ ప్రాంతంలో నిర్మించే ఇసుక ర్యాంపులలో గిరిజనేతరులు పెత్తనం అరికట్టాలని,సాగులో ఉన్న పోడు భూములకు వెంటనే హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా లంబాడాలకు ఎస్టీ రిజర్వేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పినపాక మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా పడిగా అశోక్,ప్రధాన కార్యదర్శి పడిగ వీరభద్రం, ఉపాధ్యక్షులు ఇర్ప సంపత్,వాగబోయిన శివ,గౌరవ అధ్యక్షులుగా కలేటి సునీల్ కుమార్, కోశాధికారి పూనెం సురేష్,జాయింట్ సెక్రెటరీ సోడే శాంతారావు,ఇర్ప శివకృష్ణ, కార్యదర్శులుగా వాగబోయిన పవన్ కళ్యాణ్,కోర్స గణేష్, వాగబోయిన ప్రకాష్, పడిగా అజయ్,గొంది దిలీప్,పడిగా కార్తీక్, పాయం నవేందర్, పడిగా ప్రకాష్,రేగ వెంకటేశ్వర్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరి శంకర్,కార్యదర్శులు గొగ్గల కోటి,కంగాల ప్రవీణ్,మడకం ప్రసాద్, గనిబోయిన నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కులగణన చెయ్యాలి

**-సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**కరకగూడెం, ప్రభాత వార్త:**



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ కులం ఏమిటి అని అడుగుతున్న బిజెపి పార్టీ వారు ముందు దేశంలో కులగణన చేపట్టి రాహుల్ గాంధీ ఇంటికి వెళ్లి వారి కులం అడగాలని అన్నారు. రాహుల్ గాంధీ నానమ్మ,తండ్రి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహా నేతల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రాహుల్ గాంధీ అని ,ఆయన కులం ఏమిటి అని మీకు తెలవదు అనుకుంటే ముందుగా మీ నాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీనీ అడగండి అని తెలిపారు. రాహుల్ గాంధీ కుటుంబం పై బిజెపి నాయకులు విషం చిమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.

## మణుగూరు లయన్స్ క్లబ్ కు అవార్డులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**

లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు కి అవార్డుల పంట పండింది. మణుగూరు క్లబ్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ నాయకత్వంలో ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు డివిజన్ లో చేస్తున్న సామాజిక సేవ, చైతన్య కార్యక్రమాలకు గాను ఆదివారం సత్తుపల్లి లో జరిగిన లయన్స్ రీజనల్ మీట్ అవార్డు ఫంక్షన్ లో అవార్డ్స్ రీజనల్ చైర్ పర్సన్ మందపాటి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ మణుగూరు కి అందజేశారు. క్లబ్బు ఓవరాల్ సామాజిక చైతన్య సేవా కార్యక్రమాలకు గాను రీజనల్ బెస్ట్ సెకండ్ ప్రెసిడెంట్ గా మణుగూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ కు బెస్ట్ సర్వీస్ ప్రెసిడెంట్ అవార్డును అందజేశారు. జిల్లాలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన లయన్స్ క్వెస్ట్ ప్రోగ్రాం యూత్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం నైపుణ్యాలు, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం టీచర్లకు, విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నందుకు గాను, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల ఆకలి తీర్చుటకు మధ్యాహ్న భోజన పథకానికి హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం కు, ఉచిత డయాబెటిక్ ప్రోగ్రామ్లకు అవార్డులు లభించాయి. ఉత్తమ సేవలకు గాను సెక్రెటరీ షేక్ మీరా హుస్సేన్, ట్రెజరర్ ఎం శ్రీనివాసరావు లకు సేవ అవార్డ్స్, ఓవరాల్ గా క్లబ్బుకు సేవ అవార్డ్స్ లభించాయి. ఈ సందర్భంగా రీజనల్ చైర్ పర్సన్ ఎం. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ నాయకత్వంలో వివిధ సామాజిక సేవల రంగాలలో చేసిన విశిష్ట సేవలకు గాను పురస్కారాలు లభించాయని, వీరి సేవలు పలువురికి స్ఫూర్తిదాయకం అన్నారు. రానున్న కాలంలో మరింత సామాజిక సేవలు చేసి జిల్లాలోనే అత్యుత్తమ అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నలగడ్ల సత్య ప్రకాష్ సెక్రటరీ షేక్ మీరా హుస్సేన్ ట్రెజరర్ ఎం శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ సభ్యులు ఆడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఆడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఆరు గ్యారంటీల అమలుకై ఉద్యమిద్దాం

### న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు

### కొమరం సీతారాములు

*గుండాల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

..కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు అయ్యేంతవరకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు కోరం సీతారాములు పిలుపునిచ్చారు. 6గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ప్రభుత్వం మరిచిపోయిందని వందరోజులల్లో అమలు చేస్తామని ప్రకటించింది కానీ అధికారంలోకి వచ్చి15మాసాలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ సందర్భంగా గుండాల మండల కేంద్రంలో ఆరు గ్యారెంటీల అమలకై చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతు భరోసా 15000 ఎకరాకు, మహిళలకు మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు నెలకు2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇల్లు లేని వారికి



ఇందిరమ్మ ఇల్లు, కొత్తగా పెళ్లి అయిన వధూ వరులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఈ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలు కొరకు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఉదయం 11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ప్రదర్శన ప్రారంభమై ఇందిరా పార్కు వద్ద జరిగే సభకు అధ్యక్షులుగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జే వి చలపతిరావు, వక్తలుగా కామ్రేడ్స్ సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధు, కే గోవర్ధన్, వి కోటేశ్వరరావు, గాదే ఝాన్సీ, వి సంధ్య, ఎం శ్రీనివాస్, పి మహేష్ తదితరులు హాజరై ప్రసంగిస్తారని ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు నరే షూ పర్శిక రవి, వై వెంకన్న, గడ్డం లాలయ్య, ఇసం కృష్ణన్న, మానాల ఉపేందర్, బానోతు లాలు, దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

*ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రభాత్ వార్త :*

ఇల్లందు పట్టణం, పలు కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఘన్ శ్యామ్ కుటుంబాన్ని, హరిహర క్షేత్ర ఆలయ డైరెక్టర్ బొందిలి విజయ వదిన మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని 6వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు గౌస్ మోకాలుకు శస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి రావడంతో వారిని పరామర్శించి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రముఖ వ్యాపారవేత్త జూగుల్ కిషోర్ ఖండేల్ వాల్



సోదరుడు దినదాయల్ ఖండేల్ వాల్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. అదేవిదంగా కూరగాయల వ్యాపారి వేత్త భాస్కర్ కుమారుడు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరమర్శించి మనోధైర్యం కల్పించారు. టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు వసంత్ మేనత్త ఆవునూరి




ఈశ్వరమ్మ చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, పింగళి నరేష్, సిహెచ్. శంకర్, కనతాల వసంత్ కుమార్, పెండ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కారు డ్రైవర్ బీభత్సం

### రోడ్డు వెంట ఉన్న దుకాణాలోకి దూసుకెళ్లిన కారు

### బాలుడికి తీవ్ర గాయాలు డ్రైవర్ తో సహా ఇద్దరు పరారి

*ఇల్లందు, అర్బన్ ప్రభాతవార్త :*



ఫుల్ గా మద్యం సేవించి మితిమిరిన వేగంతో కారు నడుపుతూ రోడ్డు వెంట ఉన్న దుకాణాలకు దూసుకెళ్లి విధ్వంసం సృష్టించిన సంఘటన ఆదివారం మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. క్షణాల్లో జరిగిన ఈ సంఘటన చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు కళ్ళు మూసుకొని తెరిచేలోగా విధ్వంసం జరగడంతో ఒకసారి ఉలిక్కిపడ్డారు. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ నుంచి ఇల్లందు వైపుకు వస్తున్న కారు నెహ్రూ నగర్ సమీపంలోని ఒడ్డుగూడెం పంచాయతీ రోడ్డు వెంట గల శ్రీ వైష్ణవి చికెన్ సెంటర్ కిరాణా దుకాణంతో పాటు మరో రెండు డబ్బా కిరాణా దుకాణాల పైకి దూసుకెళ్లిందన్నారు. ఈ సమయంలో ద్విచక్ర వాహనంపై సైతం దూసుకెళ్లడంతో ద్విచక్ర వాహనం సైతం ధ్వంసం అయిందని తెలిపారు. అదే సమయంలో వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు దుకాణానికి వచ్చిన బుర్సు రుత్విక్ పైకి దూసుకొని వెళ్లడంతో తీవ్ర గాయాలై కాలు విరిగిందని తెలిపారు. తీవ్ర మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు యువకులు హుటాహుటిన కారు దిగి వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయారని పేర్కొన్నారు. గాయపడిన బాలుడిని వైద్యశాలకు తరలించి, కారు నెంబర్ తో సదరు కారులో ప్రయాణించిన డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు యువకులపై పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

నేటి యువకులు, విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి



ఉండాలని ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో యువకులకు సైబర్ నేరాలపై అవగాహన హుజురాబాద్ ఏఎస్ఐ కమల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత ఫోన్ కాల్స్ కు స్పందించరాదని, దానివల్ల నష్టపోతామని అన్నారు. తెలియని వ్యక్తుల ఫోన్లను ఎత్తడం, వారికి రిప్లై ఇవ్వడం వల్ల మన ఫోన్ హ్యాక్ చేయడం జరుగుతుందని, కొంత మంది అత్యాశకు పోయి తమ బ్యాంకు పిన్ నెంబర్లు చెబుతుంటారని, దానివల్ల మనకే నష్టమని ఆమె తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవరికి మన వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ వివరాలను తెలియజేయరాదని ఆమె అన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్న పోలీసులను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు వినయ్, ధనుష్, కిరణ్, రాజు, రాజశ్రీ, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో జరుగుతున్న 16 వ వార్శికోత్స వాల్లో భాగంగా ఆదివారం జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు దంపతులు శ్రీ లక్ష్మి గణపతి సాయిబాబా దేవాలయంలో సాయిబాబాని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు దంపతులను శాలువాలతో సత్కరించారు. వారు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు కసుభోజుల వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని బల్మూరి వెంకట్ స్వగ్రామంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వ్యక్తిగత సన్నిహితుడు నిరంజన్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయనతో కలిసి హాజరయ్యారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఆ భగవంతుడు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మాజీ డైరెక్టర్ దొంత రమేష్, ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, తిరుపతి, శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తా చాటిన విద్యార్థినీలు



కొనరావుపేట, ప్రభాతవార్త.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు సత్తా చాటారు. అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్ కరాటే, కుంగ్ ఫూ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో బావుసాయిపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు పాల్గొన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థినీలు బంగారు పథకాలు సాధించినట్లు ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్‌స్ట్రక్టర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. సీనియర్ కటా విభాగంలో భూక్య గంగాదేవి గోల్డ్ మెడల్, ఎస్‌కె.సల్మా గోల్డ్ మెడల్, జూనియర్ కటా విభాగంలో జంగం శివానీ గోల్డ్ మెడల్, హర్షినీలు గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థినీలను పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, కరాటే ఇన్‌స్ట్రక్టర్ ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య స్వరూప దంపతుల కూతురు అనూష అరవింద్ వివాహ వేడుకలు ఆదివారం జరుగగా ఈ వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. వారి వెంట కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్గం సంపత్, తాటిపాముల శంకర్, అమ్ము పెద్ద రవి, అమ్ము వెంకటస్వామి, చెనవేన సాయి కుమార్ తదితరులున్నారు.

## నూతన వస్త్రలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో కొండపర్తి సమ్మయ్య కూతురి నూతన వస్త్రలంకరణ వేడుకలు ఆదివారం జరుగగా ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపర్తి సమ్మయ్య కూతురిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దినేష్, మాజీ ఎంపిటిసి అల్లం తిరుపతి, బండారి సుధాకర్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య, వార్డు మెంబర్ అల్లం సతీష్, మాజీ డైరెక్టర్ రమేష్, కార్యకర్తలు రావుల శేఖర్, ప్రవీణ్, సుధాకర్ తదితరులున్నారు.

## ఈ ఏడాది చివరి నాటికి కల్లూరుగూడెం ఫ్యాక్టరీ పూర్తిచేస్తాం

### రైతులతో రాష్ట్ర మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



దమ్మపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

ఈ ఏడాది చివరి నాటికి కల్లూరుగూడెం పామాయిల్ కర్మాగారాన్ని పూర్తిచేస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గండుగులపల్లి మంత్రి నివాసంలో తుమ్మలను వేంసూరు ప్రాంత రైతులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో తుమ్మల మాట్లాడుతూ 2025 డిసెంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చామని కీలక ప్రకటన చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నేను కల్లూరుగూడెం తాను కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్ట్ రీ స్థలానికి రాలేకపోతున్నానని కోడ్ ముగియగానే ఇందుకు సంబంధించిన పూర్తిఏర్పాట్లు చేస్తామని తుమ్మల అన్నారు. కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీకి అవసరమైన రహదారిని త్వరగా పూర్తిచేయడానికి స్థానిక రైతులు సహకరించాలని మంత్రి తుమ్మల రైతులను కోరారు. భవిష్యత్‌లో పామాయిల్ పంట సాగు చేయడమే రైతులకు అన్ని విధాలా శ్రేయస్కరమని తుమ్మల పేర్కొన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలి

దమ్మపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

సోమవారం జరిగే భారత రాష్ట్రసమితి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డ రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం దమ్మపేటలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతాయని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు హాజరౌతారని అన్నారు. ముందుగా కేక్ కటింగ్, తరువాత ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ, హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ లో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల హన్మకొండలో జరిగిన ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ పరీక్షలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన విజ్ఞాన్ నెక్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర యాదవ్ అన్నారు. ఈ ఒలంపియాడ్ లో ఏ. సిరి చందన, ఎస్. అక్షర రాష్ట్రస్థాయిలో ర్యాంకులు, అవార్డులను కేయూ ఉప కులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, డిప్యూటి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ప్రశాంత్ రెడ్డి లచే అందుకున్నారని అన్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేస్తున్న విజ్ఞాన్ యాజమాన్యాన్ని వారు అభినందించారు.

## కరాటే లో విద్యార్థుల ప్రతిభ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల సిరిసిల్లలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారని కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఎస్కే జలీల్ తెలిపారు. కటాస్ లో వెన్నెల, గౌసియా, ఫాతిమా, జున్ను కావ్య,



జి. సహస్ర, సిహెచ్ హర్షవర్ధన్, సాయి చరణ్ లు గోల్డ్ మెడల్స్, పి. అను శ్రీ కి సిల్వర్ మెడల్ లు సాధించారని ఆయన తెలిపారు.




## ఘనంగా అంకమ్మ తల్లి, పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠ



దమ్మపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ అంకమ్మతల్లి, పోతురాజు స్వామిల విగ్రహ ప్రతిష్ఠ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. భక్తజనసందోహం మధ్య పురోహితుల మంత్రోక్షారణల మధ్య ప్రతిష్ఠా వేడుకలు జరిగాయి. కాగా ఈ వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్యేను అర్చకులు, కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆలయంలో దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, చీకటి శ్రీనివాసరావు, య ర్రగొర్ల రాధాకృష్ణ, నరుకుళ్ళ శ్రీనాథ్, గూడపాటి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు





అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని కావిడగుండ్ల గ్రామంలో షేక్ జలాలుద్దీన్-బీజ్జాన్ దంపతుల కుమారుడి పంచకట్టు, కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలో జారె పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం నారాయణపురం గ్రామంలో జపరుగుతున్న కట్టమైసమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న జారె ప్రత్యేక పూజలు చేశారు. జాతర ఆఖరిరోజు నేపథ్యంలో ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జారె ప్రారంభించారు. అక్కడనుండి అదే గ్రామంలో జ్ఞానాల వెంకటేశ్వరావు మనవడు, మనవరాలి నూతన వస్త్రాలంకరణ వేడుక ఇటీవల జరగ్గా వారికి ఇంటికి వెళ్ళిన జారె చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన సొసైటీల చైర్మన్‌లు, డైరెక్టర్‌లు

దమ్మపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి నియోజకవర్గ సొసైటీల చైర్మన్‌లు, డైరెక్టర్‌లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలోని తుమ్మల స్వగృహంలో ఆయనను కలుసుకున్న వారు సొసైటీల పరిధిలో ఉన్న సమస్యలను మంత్రికి వివరించారు. అదే విధంగా వీరి పదవీకాలం మరో ఆరునెలలు పొడిగించినందుకు గాను ప్రభుత్వం తరపున మంత్రి తుమ్మలకు వారు ధన్యవాదాలు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో పెరుగుతున్న సొసైటీల గురించి మంత్రి తుమ్మ అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలో తుమ్మల మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఇదే క్రమంలో మంత్రి తుమ్మలను వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# వడ్ల బోనస్ చెల్లించాలని మంత్రి పొంగిలేటికి రైతుల వినతి

## రెండు నెలలు దాటుతున్న రైతుల ఖాతాలో జమ కాని వైనం

కారేపల్లి ఫిబ్రవరి 16 ప్రభాత వార్త

సింగరేణి మండలంలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకున్న సన్న వడ్ల రకానికి సంబంధించి ప్రభుత్వం చెల్లించాల్సిన క్వింటాకు 500 రూపాయల బోనస్ రెండు నెలలు దాటుతున్న ఇంతవరకు చెల్లించలేదని తెలుపుతూ సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ కిలారి అప్పారావు వడ్డే వెంకన్న కుర్ర శ్రీనివాసరావు బట్టు నరసయ్య మంకిని చిన్న సైదులు పాపినేని సత్యనారాయణ కాసాని లక్ష్మీనారాయణ ఆదివారం రఘునాధపాలెం మండల పర్యటనలో ఉన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మాదారం గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్ ఇతర సమస్యలపై కూడా మంత్రికి వివరించారు. స్పందించిన మంత్రి వారం రోజుల్లో రైతుల ఖాతాలో చెల్లించాల్సిన బోనస్సు జమ చేసేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. . సింగరేణి మండల వ్యాప్తంగా2 89 మంది రైతులు ధాన్యాన్ని




విక్రయించగా ప్రభుత్వం అందజేయాల్సిన సన్న రకం వడ్ల బోనస్ 217 మంది రైతులు ఖాతాల్లో ఇంతవరకు జమ కాలేదు. మండలంలోని నాలుగు కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 14 వేల 470 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశారు. అయితే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు విక్రయించి రెండు నెలలు దాటుతున్న పలు కేంద్రాల్లో రైతులకు బోనస్ పడకపోవడంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. ..మండల పరిధిలోని మాదారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో 104 మంది రైతులద్వారా 6278 క్వింటాళ్ల 40 కేజీలు కొనుగోలు చేశారు. అయితే కేవలం ఫిబ్రవరి మూడవ తేదీ వరకు 12 మంది రైతులకు మాత్రమే బోనస్ ఖాతాలో పడ్డది. మిగతా మంది రైతులందరూ ప్రతిరోజు సంబంధిత ఐకెపి సిబ్బంది అధికారులను సంప్రదిస్తూనే ఉన్నారు. ఇదేవిధంగా మండలంలోని విశ్వనాథ పల్లి లో 41మంది రైతుల ద్వారా 2022 ధాన్యాన్ని 41 మంది రైతుల వద్ద నుంచి సేకరించిన ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా బోనస్ పడలేదు. అదేవిధంగా మాణిక్యారం కొనుగోలు కేంద్రం ద్వారా43 రైతుల నుండి 2439 కుంటాల ధాన్యాన్ని సేకరించగా కేవలం నలుగురికి మాత్రమే బోనస్ వచ్చింది. ఇకపోతే కారేపల్లి కొనుగోలు కేంద్రం ద్వారా 96 మంది రైతుల నుండి3603 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా కేవలం 56 మంది రైతులకు బోనస్ పడగా మిగతా 40 మంది రైతులు ఎదురుచూస్తున్నారు.

# కార్మిక చట్టాలు రక్షణ కోసం పోరాడండి

కారేపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులపై దాడి కొనసాగిస్తూ కార్మికులను కట్టు బానిసలు చేసే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు, మండల కేంద్రం కారేపల్లి లో ఆదివారం టియుసిఐ కారేపల్లి కామేపల్లి ఏరియా మహాసభ ధారావత్ సక్రు అధ్యక్షతన . నిర్వహించారు ఈ సందర్భంగా జి రామయ్య మాట్లాడుతూ సంఘటిత ఆ సంఘటిత కార్మిక వర్గం కార్మిక చట్టాల రక్షణ కోసం మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర పాలకులు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని వాగ్దానాలు చేస్తున్నారే తప్ప ఏండ్లు గడుస్తున్న కార్మికులను చట్టబద్ధమైన హక్కులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు.





గ్రామపంచాయతీ ఆశ అంగన్వాడి భవన నిర్మాణం ఆటో తదితర రంగాల కార్మికులకు పనికి భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు రాష్ట్ర పాలకులు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అదేవిధంగా తెలంగాణలో కార్మిక మంత్రిని వెంటనే ఏర్పాటు చేసి 75 జీవోలను గెజిట్ చేయాలని వారి డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు మాదారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని దానిలో పనిచేస్తున్న వివిధ రంగాల కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో టి యు సి ఐ జెండాను ధారావత్ సక్రు ఎగరవేశారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు పెరబోయిన వెంకన్న, ఖైరుద్దీన్, జోగా నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు గుగుల్ తేజ, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ నూకల రమేష్ గద్దల రమేష్ బద్రి నాయక్ దేవా బందారు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు..

# సేవాలాల్ స్ఫూర్తితో ఐక్యంగా గిరిజనులు ముందుకు సాగాలి

## వైరాలో ప్రభుత్వం సేవాలాల్ విజ్ఞాన కేంద్రం నిర్మించాలి

## తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

వైరా,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:

సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజనులు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. ఆదివారం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు వైరా శాంతి నగర్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ గుడి వద్ద సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్



స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని, వైరా కేంద్రంగా సేవాలాల్ మహారాజ్ విజ్ఞాన కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు బడ్జెట్లో కనీసం 10% నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా వీరభద్రంతో పాటు పట్టణ ప్రజా సంఘాల నాయకులు కొంగర సుధాకర్, శాంతినగర్ తండా నాయకులు వాంకుడోతు బీక్యానాయక్, బానోతు వెంకటి, ధీరావత్ వెంకట్, బానోతు రామునాయక్, తేజావత్ రాము, తేజావత్ సైదులు, ధరావత్ రాంబాబు, భూక్యా రమేష్, బానోతు పీర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అనారోగ్యంతో వైద్య విద్యార్థి మృతి




కారేపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సింగరేణి మండలం బి క్యా తండ గ్రామానికి చెందిన వైద్య విద్యార్థి అ ఖిల్(22 )అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మండల పరిధిలోని భీక్య తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ హచ్చు సింగరేణి కాలరీస్ కంపెనీలో ప్రస్తుతం పని చేస్తున్నాడు.అతని కుమారుడు వాంకుడోత్ అఖిల్ ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.. సమాచారం తెలుసుకున్న నాయకులు అజ్మీర వీరన్న పలువురు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు

# రాజేందర్‌తో కలిసిన డాక్టర్ భట్టు నాగేశ్వరరావు



కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

ఎంపీ ఈటెల రాజేందర్‌తో కలిసి సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో డాక్టర్ భట్టు నాగేశ్వరరావు పాల్గొన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం రాజ బొల్లారం తండాలో ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరి కమిటీ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు విశిష్ట అతిథులుగా డిటీడీఓ వినోద్‌కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ఓఎస్‌డి నర్సింగ్‌రావు, భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, బీజేపి పార్టీ సీనియర్ నాయకులు విక్రమ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గౌరారం జగన్, బొల్లారం గిరిజన మోర్చా నాయకులు చందర్ నాయక్, సక్రాం నాయక్, గోపి నాయక్, మాజీ సర్పంచ్ మంగ్యానాయక్, దీపక్, మహిళా నాయకురాలు సునీత నాయక్, స్వప్న రాజపూర్లారం తండా వాసులు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదాన ప్రసాదను స్వీకరించారు.అదే విధంగా సేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తు తెచ్చుకుంటూ వారి కృప, కరుణలతో భారతదేశంలో నివసించే ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించేలా ముందుకు సాగాలని నేతలు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సంచార జీవులను ఐక్యమత్యం వైపు నడిపించారని వారి సన్మార్గంలో అందరూ పయనించాలని, ఐక్యమత్యంగా ఉండాలని మహారాజ్ సేవలను కొనియాడారు.టీఎస్‌సి మెంబర్ డా॥ భట్టు నాగేశ్వరరావు మాట్లాడు తూ.... ఆ రోజులలో లదేణి పేరుతో గిరి ప్రాంతాలలో నివసించే గిరిజనులను ఏకం చేసి వారిలో వ్యాపార ధోరణి పెంచారు.సమాజంలో మంచి సన్మార్గం వైపు నడిచే విధంగా చైతన్య పరిచిన చెంత సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారు కార్యక్రమం యావత్ గిరిజన జాతి అందరికీ ఆనందదాయమని కొనియాడుతూ ప్రసంగించారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# ఆలయ నిర్మాణానికి దాతలు లక్ష, 25, వేలు విరాళాలు...



***సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త***

సత్తుపల్లి పట్టణంలోని ద్వారక పూరి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సమయం దగ్గర పడుతున్న కొలది ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వస్తూ ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులు లకు అందిస్తున్నారు. దీనిలో భాగంగా దాతలు ఆదివారం దాదాపు లక్ష 25, వేలుమేర ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి స్వామి వారి మీద ఉన్న తమ భక్తిని నిరూపించు కున్నారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన హరివిల్లు కలర్ ల్యాబ్స్ దాసరి సత్యనారాయణ భార్య పద్మ, వెంకటరమణ, బాలాజీ ల తల్లిదండ్రులు దాసరి అయోధ్య రామయ్య నారాయణమ్మ జ్ఞాపకార్థం 58, వేల 116 లు ఆలయ కమిటీ బాధ్యులకు అందజేయడం జరిగింది. వీరితోపాటు నరెడ్ల కృష్ణారెడ్డి భార్య నాగరత్నమ్మ కేశవరెడ్డి భార్య ప్రమీల రాణి లు ముందుకు వచ్చి రూ25 వేల 116 లువిరాళంగా అందించారు. చింతలపూడి వాస్తవ్యులు మాకరాజు వెంకట పూర్ణచంద్ర రాజు భార్య సుబ్బలక్ష్మి అల్లుడు మనీ భాస్కరరాజు కుమార్తె డింపుల్ నందిని జయ వెంకట శివరామరాజు లు రూ11,116 లు విరాళంగా అందించారు. కంకటి వెంకటేశ్వరరావు భార్య స్వరూప లు11,116 రాసినప్పటికీ ఈరోజు 5,116 రూపాయలు మాత్రము ఆలయ సభ్యులకు అందజేయడం జరిగింది. జలధాని సూర్యనారాయణ భార్య రామలక్ష్మి ప్రతాప్ భార్య నాగలక్ష్మి లు 10,116 రూపాయలు విరాళంగా అందించారు. రాఘవాపురం వాస్తవ్యులు అచ్చున వెంకట అప్పారావు భార్య లక్ష్మీనరసమ్మ 5,116 రూపాయలు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ చెందిన వల్లాల రాజేందర్ భార్య స్వాతి 5,116 రూపాయలు ఆలయ కమిటీ బాధ్యులకు విరాళంగా అందజేయడం జరిగింది. స్వామి ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చిన పై దాతలు కుటుంబాలను వెంకటేశ్వర స్వామి చల్లంగా చూడాలని ఆలయ కమిటీ బాధ్యులు కోరుతున్నారు. కమిటీ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ, విగ్రహ ప్రతిష్ట చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు ముందుకొచ్చి విరాళాలు అందించిన పై దాతలకు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



***తల్లాడ, ఫిబ్రవరి 16,***

మండల పరిధిలోని బిల్లుపాడు, బాలపేట, మిట్టపల్లి, తల్లాడ గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు కిషోర్,అడపా అనిల్చౌదరి పంపిణీ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే రాగమయి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైన లబ్దిదారుల వద్దకు వెళ్ళి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారాల అజయ్, షేక్ జమాల్, సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్,నాగుల్మీరా పాల్గొన్నారు.

## ఇంట్లో చోరీ... లక్ష ఎత్తుకెళ్లిన దొం గ ఇంటిని పరిశీలించిన పోలీసులు



***సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త***

పట్టపగలు ఇంట్లో ఎవరూ లేనిది చూసి ఇంట్లో ఉన్న లక్షా తొమ్మిది వేల 500 రూపాయలు నగదును గుర్తుతెలియని వ్యక్తి దొంగలించికెళ్లిన సంఘటన మం డల పరిధి లోని కిష్టారం అంబే ద్కర్ కాల నీలో ఆదివారం జరి గింది. బాధితుడు పాగా వెంకటేశ్వరరావు ఆదివారం పోలీసులకు ఫిర్యాదుచేయడం జరిగింది. తనకున్న మూడు ఎకరాలు పొలం అభివృద్ధి చేసుకోవడానికి 99,500 రూపాయలు సొసైటీలో లోను తీసుకోగా, వీటితోపాటు మరో 10 వేల రూపాయలు మొత్తం 1,09,500 రూపాయలు నగదును బీరువాలో లాకర్లో పెట్టి శనివారం సింగరేణి లో వెంకటేశ్వరావు డ్యూటీ కి వెళ్ళటం జరిగింది. సైలో బంకర్ వల్లఇబ్బందులు గురవుతున్నా మని గ్రామస్తులు నిరాహార దీక్ష చేస్తున్న శిబిరం వద్దకు భార్యా పిల్లలు వెళ్లడంతో ఇదే అదునుగా భావించిన దొంగ పట్టపగలే ఇంట్లోకి కెళ్ళి బీరువా లాకర్ పగలగొట్టి అందులోని 1,09,500 రూపాయలునగదు దోసుకెళ్లాడు. ఆదివారం ఉదయం డబ్బులు అవసరం ఉండి భార్య బీరువా తెరవటానికి వెళ్లి చూడగా లాకర పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు మొత్తం ఎత్తుకెళ్లినట్టు కనిపించింది. ఈ విషయాన్ని పోలీసులకు బాధితులు పి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేయడంతో ఎస్సై రఘు సిబ్బందితో వచ్చి దొంగతనం జరిగిన గృహాన్ని బీరువాని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి తుమ్మలను సన్మానించిన సొసైటీ చైర్మన్లు



***కల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీ చైర్మన్ల పదవీకాలం ఆరు నెలల వరకు పొడగించారని, వాస్తవానికి చైర్మన్ల పదవీకాలం నేటితో ముగియనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరలా తిరిగి చైర్మన్లకు ఆరు నెలలపాట పగ్గాలు అప్పగించినట్లు మంత్రి తుమ్మల తన నివాస గృహం దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లిలో తెలిపారు. ఆదివారం ఉదయం వెళ్ళి మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటి చైర్మన్లు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, బోబోలు లక్ష్మణరావు, నర్వనేని పెద్ద అంజయ్య, చావా వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, తుమ్మల అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డిని పరామర్శించిన నాయకులు



***తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త***

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల కృష్ణారెడ్డిని ఆదివారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బండి బాలశౌరి, జమాల్, బుచ్చిబాబు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి తుమ్మల



***తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త***

సొసైటీ చైర్మన్ల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడగించడం కోసం కృషిచేసిన వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సొసైటీ చైర్మన్లు ఘనంగా సన్మానించారు. ఆదివారం తుమ్మల నాగేశ్వరరావు స్వగ్రామమైన గండుగులపల్లిలో గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, కలకొడిమ సొసైటి చైర్మన్ దిరిశాల నరసింహారావు ఆధ్వర్యంలో చైర్మన్లు తుమ్మలను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తూము వీరభద్రరావు మాట్లాడుతూ రైతు బాంధవుడిగా పేరున్న తుమ్మలను ఇటీవల చైర్మన్లు కలిసి ఫిబ్రవరి 17తో సొసైటీ చైర్మన్ల పదవీ కాలం ముగియనుందని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సొసైట చైర్మన్ల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగించాలని కోరిన నేపథ్యంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్ళి పాలకవర్గాల పదవీ కాలాన్నీ పెంచడానికి చేసిన కృషి ఫలించిందని, ఈ సందర్భంగా తుమ్మలను అభినందించారు.

## మిరప రైతుల ధర్నాను జయప్రదం చేయండి



***తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త***

ఈ నెల 18వ తేదీన ఖమ్మం గ్రైండ్ మార్కెట్ వద్ద జరిగే మిరప రైతుల ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ కోరారు. ఆదివారం స్థానిక సిపిఎం ఆఫీస్లో రాజబోయిన సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిరప రైతులు అనేక చీడ పీడలకు వ్యయ ప్రయాసలకోర్చి, ప్రకృతి వైపరీత్యాలకు ఎదుర్కొని పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యతలు చేసుకుంటున్నారని, ఖమ్మం జిల్లాలో ఇప్పటికే ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అనేక మంది అప్పుల బాధ తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురై గుండెపోటుతో మృతిచెందుతున్నారని అన్నారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పార్టీ శ్రేణులు అందరూ కృషిచేయాలని, మిరప రైతులకు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకష్ట హర గణపతి హోమములు

***మేళ్లచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త***

స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో ఆదివారం సంకష్ట హర చతుర్థి ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా గణపతి హోమములు, వివిధ పుష్పమాలలతో అలంకరణ, పంచామృత అభిషేకములు, అర్చనలు, హారతులు, పూర్ణాహుతి, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద విత రణ, గుడిసేవలు, విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

# పండితాపురంలో లింగమంతుల స్వామి బోనాల వేడుకలు



## ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో మొక్కులు చెల్లింపు

**కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పండితాపురం, బండిపాడు, రాయిగూడెం గ్రామాల యాదవులంతా సమిష్ఠిగా ప్రతి ఇంటిలో బోనాలు వండుకొని ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో, ఆడ, మగ వయోభేదం లేకుండా ప్రతీ ఒక్కరూ గ్రామ శివారులోని సీతబంధం వాగు దగ్గర ఉన్న లింగమంతుల స్వామి గుడి దగ్గరకు ఊరేగింపుగా వెళ్ళి ఆదివారం బోనాలు చెల్లించారు. యాదవులు తమ బంధువులను, స్నేహితులను పిలుచుకొని ప్రతి ఏటా నిర్వహించే ఈ పండుగ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొంత జ్వరంతో ఉన్నప్పటికి యాదవులను ఉత్సాహపరుస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం దురాజ్‌పల్లిలో జరిగే పెద్దగట్టు లింగమంతుల జాతర ప్రారంభమయ్యే రోజున ప్రతి ఏటా గంగమ్మని, లింగమంతుల స్వామికి మొక్కులు చెల్లించడం గ్రామంలో అనాదిగా, ఆనవాయితీగా వస్తుందని, ఈ సాంప్రదాయాన్ని తరతరాల నుండి నిర్వహించడం జరుగుతూ ఉందని, మొక్కులు చెల్లించడం జరుగుతుందని, ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, పల్లెలు పచ్చగా కళకళలాడాలని, జల సమృద్ధి మెండుగా ఉండాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా హాయిగా గడపాలని కోరుతూ మొక్కుకున్నట్లుగా మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున జాతరను తలపిస్తుందని, ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నందుకు గ్రామస్తులును అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా గంగమ్మకు లింగమంతుల స్వామికి ఉమ్మడిగా గొర్రెపోతులు బలిలి ఇచ్చి మొక్కులు చెల్లించారు. 100కుటుంబాలకు పైగా ఉన్న యాదవులు, మహిళలు భారీగా ఎత్తున పాల్గొని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లిఖార్జునరావు, చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్, మొరిమేకల కోటయ్య, తుప్పాతి రవికుమార్, గ్రామ పెద్దలు బానోతు నర్సింహా నాయక్, శీలం పులన్లయ్య, మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, భూక్యా నాగేంద్రబాబు నాయక్, బండిపాడు మేకల మల్లిఖార్జునరావు, కానబోయిన వెంకటనారాయణ, అల్లిక జక్కయ్య, చింతల పెద్ద వెంకయ్య, కేతబోయిన రాంబాబు, అరిపిన్ని వెంకటేశ్వర్లు, సోమనబోయిన నాగేశ్వరరావు, చింతల చిన్న వెంకటేశ్వర్లు, చింతల వెంకయ్య, ఎర్రగడ్డ చంద్రయ్య, ఎర్రగడ్డ గురవయ్య, కంపసాటి ఉపేందర్, అల్లిక ఉపేందర్, సత్తి చిట్టిబాబు, చిన్నబోయిన సత్యం, చిన్నబోయిన వీరబాబు, సత్తి సైదులు, బరిగల లింగయ్య, చిన్నబోయిన కృష్ణ, చిన్నబోయిన నాగేశ్వరరావు, మేకల కృష్ణ, కేతబోయిన లాలయ్య, కానబోయిన బిక్షం, మహిళలు, యువకులు భారీగా పాల్గొన్నారు.







# సేవాలాల్ మహారాజ్ మార్గం నేటి సమాజానికి ఆదర్శనీయం



**కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో లంబాడా హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు భూక్యా నాగేంద్రబాబు నాయక్, యువజన నాయకుడు బాదావత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన సేవాలాల్ మహారాజ్ 286వ, జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్, మాజీ జడ్‌పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాలులర్పించారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... లంబాడ గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని ఆయన అనుసరించిన విధానాలు మానవ జీవితానికి ఆరోగ్యానికి ఎంతో ప్రధానమని, మూడ విశ్వాసాలను నమ్మకూడదని, అహింసే పరమధర్మమని, తన ధర్మం ద్వారా, తన నిష్ఠతో భక్తితో, దేవతను మెప్పించగలిగాడని, అలాంటి మహా వ్యక్తి యొక్క జీవితం మనందరికీ గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు. ముఖ్యంగా బంజారాలకు చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలు వారు చూపించినటువంటి ధర్మ మార్గం బంజారా ప్రజలు సేవాలాల్ మహారాజ్ అనుసరించినటువంటి నీతి నియమాలు కట్టుబడి ఉండేవారని చెప్పడం జరిగింది. బంజారా ప్రజలు పాటించవలసినటువంటి ఆహార నియమ నిబంధనలు మద్యం, మాంసంకు దూరంగా ఉండాలని చెప్పడం జరిగింది. గోర్ బంజారా జాతి ఏక్ వాత్ ఏక్ జాత్ అనే మాటను వజ్రాయుధంగా భావించి గోర్ బంజారా ప్రజలందరూ పాటించాలని సేవాలాల్ మహారాజ్ ఎల్లప్పుడూ తాపత్రయపడేవారు పండ్లను పాలను ఆహారంగా భుజించేటటువంటి సేవాలాల్ మహారాజ్ ప్రజలకు తాను మార్గదర్శిగా ఉన్న ఎన్నో సంఘటనలను మేకల మల్లిబాబు యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బానోత్ నర్సింహానాయక్, తండా నాయకులు ధరావత్ లాకు, బానోతు బాసు, భీముడు నాయక్, బాదవత్ హాల్య నాయక్, గుగులోత్ రుబ్బ్య నాయక్, ఉపాధ్యాయులు బోడా నాగు, ముత్తయ్య, సీతారాములు, శాంతి, ఉపేందర్, జగపతిబాబు, గుగులోతు బావ్‌సింగ్, బానోత్ మున్న, శ్రీను, నాగరాజు, భూక్యా చాంప్ల, బానోత్ రామాలక్ష్మీ, భూక్యా వీరన్న, నందా, శివాజి, రాము, రమేష్, రవి, సురేష్, రఘు, అంజలి, విజయ, అరుణ, లక్ష్మీ, నీల తదితరలు పాల్గొన్నారు.










**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** అనాసాగరం గ్రామంకు చెందిన కాంగ్రేస్ నాయకుడు తాటికొండ కృష్ణయ్య మనవడి అన్నప్రసాన కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మ ంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్టువస్త్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, మేళ్ళచెర్వు నాగేశ్వరరావు, కడియాల శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల నరేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, సూరేపల్లి రామారావు, కొర్లకుంట నాగేశ్వరరావు, బోయిన వేణు, చిట్టెంశెట్టి రాంబాబు, మదార్, తుమ్మలపల్లి వెంకటనారాయణ, చిలకబత్తిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్‌లో కొనకంచి కనకమ్మ మృతి



**కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ఊట్కూరు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొనకంచి శంకర్ మాతృమూర్తి కొనకంచి కనకమ్మ మృతి చెందారు. ఆమె మరణ వార్తను తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కనకమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, నాయకులు భూక్యా హేమ్లా, కన్నమాల రాంబాబు, కల్తీ పాపారావు, నల్లమోతు సుధాకర్, నల్లపాటి సత్యం, ఈసం హన్మంతరావు, కల్తీ హన్మంతరావు, కల్తీ రాము, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు తదితరులు పాల్గొని కనకమ్మకు నివాళులర్పించారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన వీరన్న



**కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వడ్డెర కులస్తుల హక్కుల సాధన కొరకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కామేపల్లి మండల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు రాయల వీరన్న కలిసి విన్నవించారు. బీసీలకు 42శాతం కాదు, విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 48శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, కులగణన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టాలని కోరారు. బీసీ నినాదం ఒకచోట ఉండాలని అన్నారు.

# ఎల్ఐసీలో కదులుతున్న స్కామ్‌ల డొంక

**-విజిలెన్స్ ఇంక్వేరీ దిశగా అడుగులు**

**-క్రిమినల్ కేసులకు సిఫార్సు...?**

**-అవినీతి ఏజెంట్ల గుండెల్లో పరిగెడుతున్న రైళ్ళు**

**-ఎల్ఐసీలో ఏ నోట విన్న వార్త కథనాలపైనే చర్చ**

**-వార్త వరుస కథనాలపై హర్షం వ్యక్తం చేస్తున్న పాలసీదారులు**

**-రెండుగా చీలుతున్న ఏజెంట్ వ్యవస్థ**

**-కోదాడ కేసు మాదిరి భద్రాచలం శాఖలో సైతం నమోదు కానుందా..?**

**-యూనియన్‌లను అడ్డం పెట్టుకుని చక్రం తిప్పుతున్న పెద్ద మనుషులు ఎవ్వరూ ..?**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ కార్పొరేషన్ శాఖ భద్రాచలం నందు జరిగిన అవినీతి స్కామ్‌పై పూర్తి ఆధారాలతో ప్రచురించిన వార్త కథనాలతో ఎల్ఐసీ ఉన్నతస్థాయి అధికారులు లోతుగా విచారణ చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఆదివారం వార్త పత్రికలో "ష్ ... గప్‌చుప్" అనే శీర్షికతో ప్రచురించబడిన కథనం ప్రకారం ఇటువంటి కేసులు ఒక భద్రాచలం బ్రాంచ్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక బ్రాంచ్‌ల్లో చోటుచేసుకుని ఉండవచ్చునని, సంస్థను మోసం చేసి నకిలీ ధృవీకరణ పత్రాలతో అప్పటికప్పుడు భీమా సౌకర్యం పొందిన ఘటనలు ఉండవచ్చు కానీ, పక్కా స్కెచ్‌తో ఏడు సంవత్సరాల ముందు నుంచే పాలసీలు నమోదు చేసి నామమాత్రపు ప్రీమియంలు పెట్టి భారీ మొత్తంలో భీమా పొందే పాలసీలను ఎంచుకుని ఆచరణలో పెట్టిన కథనంతో ఎల్ఐసీ యాజమాన్యం సైతం విస్మయానికి గురైనట్లు సమాచారం. దీనితో ఇటువంటి కేసులు ఇంకా ఎక్కడెక్కడ జరిగాయి ...? భద్రాచలంలో ఎన్ని ఉండవచ్చు ...? ఈ విధమైన స్కామ్‌లకు తెర లేపుతున్న ఏజెంట్లు ఎవరు ..? అనే అనేక కోణాలలో విచారణ చేపట్టేందుకు విజిలెన్స్ ఇంక్వేరీని నియమిస్తున్నట్లు సమాచారం. ఆదివారం వార్త కథనాలను సామాజిక మాధ్యమాల్లో చూసి వందలాది మంది ఎల్ఐసీ డెవెలప్‌మెంట్ ఆఫీసర్‌లు, క్లియ, ఏజెంట్లు, అధికారులు, సిబ్బంది దీనిపై స్పందిస్తూ చర్చకు తెర లేపారు.

**-క్రిమినల్ కేసులకు సిఫార్సు...?:** భద్రాచలం ఎల్ఐసీ శాఖలో భూక్యా శ్రీరాములు అనే వ్యక్తి తాను బ్రతికుండగానే తనకు తెలియకుండా ఇన్సూరెన్స్ పాలసీ ఏర్పాటు చేసి చనిపోయినట్లుగా మరణధృవీకరణ సృష్టించి రూ.10లక్షల భీమాను నగదును డ్రా చేసిన సంఘటనపై విచారణ చేపట్టిన ఎల్ఐసీ అధికారులు ఈ అవినీతికి తెరలేపిన ఏజెంట్, వ్యక్తుల నుండి నగదును రికవరీ చేయడం జరిగినట్లు శాఖ బ్రాంచ్ మేనేజర్ ప్రభాతవార్తకు తెలియజేశారు. అయితే దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ వరంగల్ రీజనల్ ఆఫీస్‌కు రికమండ్ చేసినట్లుగా తెలియజేశారు. అయితే నేడే, రేపో క్రిమినల్ చర్యలు కూడా సిఫార్సు చేస్తూ పోలీసు శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. ఇట్టి సంఘటనపై అవినీతికి పాల్పడిన ఏజెంట్‌ను ఇప్పటికే సంస్థ పరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఇతనికి సహకరించిన పై స్థాయి ఏజెంట్‌లు, ఆఫీస్ సిబ్బంది, గుట్టురట్టు కానుందని తెలుస్తుంది. చట్టపరమైన చర్యలు తీసుకోవడం మొదలైతే ఈ ఒక్క కేసులోనే కాకుండా గతంలో జరిగిన అనేక అవినీతి ఆరోపణలపై కూడా విచారణ జరిగే అవకాశం ఉందని, దీంతో అనేకమంది కటకటాల పాలయ్యే అవకాశాలు ఉన్నట్లు సంస్థ అభివృద్ధి కోసం నిజాయతీగా పనిచేస్తున్న కొంతమంది ఏజెంట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**-రెండుగా చీలుతున్న ఏజెంట్ వ్యవస్థ :** ఆదివారం ఎల్ఐసీ ఏజెంట్‌ల మధ్య జరుగుతున్న చర్చలను పరిశీలిస్తే రెండు వర్గాలుగా చీలిపోయినట్లు కనిపిస్తుంది. ఒకవైపు నిజాయతీగా సంస్థ అభివృద్ధి కోసం, పాలసీదారుల సేవ కోసం నిజాయతీగా పనిచేస్తున్న ఏజెంట్‌లు నిలబడగా ... మరోవైపు వారి అభివృద్ధి కోసం, వారి ఎదుగుదల కోసం సంస్థను నిలువునా ముంచేస్తూ పాలసీదారుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుంటున్న అవినీతిపరమైన ఏజెంట్లు ఉన్నట్లు అర్థమవుతుంది. ఎల్ఐసీ యాజమాన్యం ఏ నిమిషం, ఏ నిర్ణయం తీసుకుంటుందోనని అవినీతిపరమైన ఏజెంట్‌ల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ఏది ఏమైనా ఇప్పటికే అవినీతిలో కూరుకుపోయి పరువు పోగొట్టుకున్న ఎల్ఐసీ భద్రాచలం శాఖను పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఒకప్పటి నిజాయతీకు మారు పేరు అయిన శాఖకు పూర్వ వైభవం కల్పించాలని ఏజెంట్లు, పాలసీదారులు కోరుతున్నారు.

**-యూనియన్‌లను అడ్డం పెట్టుకుని చక్రం తిప్పుతున్న పెద్ద మనుషులు ఎవ్వరూ ..? :** ఒకపక్కన ధనార్జనే ధ్యేయంగా ఎత్తులకు పైఎత్తులు వేస్తూ అవినీతికి తెరలేపుతూ ఇటు సంస్థను, అటు పాలసీదారులను ముంచేస్తున్న అవినీతి ఏజెంట్లకు అండదండలు అందిస్తూ శాఖ పరంగా నేనున్నాంటూ భరోసా కల్పిస్తున్న యూనియన్‌లను అడ్డం పెట్టుకుని చక్రం తిప్పుతున్న ఉన్నతస్థాయి అధికారులపై కూడా అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. త్వరలో జరగబోయే పోలీసు విచారణ, విజిలెన్స్ విచారణలో ఇట్టి అధికారులపై కూడా లోతు విచారణ జరగనున్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా కోదాడ బ్రాంచ్‌లో జరిగిన భారీ స్కామ్‌పై సిబీఐ విచారణ చేపట్టి 190 మంది పాలసీదారులను బ్రతికుండగానే చనిపోయినట్లు నకిలీ ధృవీకరణ పత్రాలు సమర్పించి రూ.3.14కోట్లు లూటీ చేసిన సంఘటనను మించి భద్రాచలం శాఖలో అవినీతి బయటపడే అవకాశం ఉందని, దీనిపై పూర్తి స్థాయిలో న్యాయ విచారణ లేదా సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని అనేకమంది పాలసీదారులు డిమాండ్ చేస్తున్నారు. ఏదేమైనా ఎల్ఐసీ ఉన్నతస్థాయి అధికారులు ఇటువంటి అవినీతి పరమైన సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు పారదర్శకతతో వ్యవహరించి నిజాయతీగా అవినీతిని బయట పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని మరొకరికి ఇటువంటి తప్పు చేయాలంటూ వెన్నులో వణుకు పుట్టే విధంగా ప్రవర్తించాలని పాలసీదారులు కోరుకుంటున్నారు. ఇట్టి సంఘటనలను కాలం సాగదీస్తూ తాత్సారం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకుని పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టాలని, నిజాయతీగా ఎల్ఐసీ గురించి వివరిస్తూ పాలసీలు సేకరణకు ప్రజల్లోకి వెళ్ళే విధంగా నిజాయతీ గల ఏజెంట్లకు మనోధైర్యం కల్పించాలని కోరుతున్నారు.

## వృద్ధులకు అన్నదానం

*ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:*



తెలంగాణ నారాయణ విద్య సంస్థల ఆధ్వర్యంలో వృద్ధులు, పిల్లలకు పండ్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ నారాయణ విద్య సంస్థల జి.యం గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఖమ్మం లో ఉన్న శ్రీ సత్యసాయి బాబా వృద్ధాశ్రమం లో వృద్ధులకు మెఫి అనాధాశ్రమం లో అనాథ పిల్లలకు పండ్లు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం యస్.రాంకీ , ఆర్.ఐ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్స్ రేఖ ,శ్రీ రామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకం విధి విధానాలను పరిశీలించిన కలెక్టర్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 16 - ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజన పథకం అమలు, విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతులలో సమర్థవంతంగా నిర్వహించేందుకుగాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో





మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ మరియు ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు. కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు అమలు విధానాలు పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు, బిల్లులు వాటి మంజూరుకు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్ మరియు ఫైనాన్సు అధికారి శ్రీనివాస్ రావు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్థవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులంకషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ , కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

